ప్రజా
# రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం
RNI No:/2023/87888

**పాత్రికేయులు కావలెను**
తెలంగాణ, ఆంధ్ర రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుచున్న
ప్రజా రిపబ్లిక్
తెలుగు దినపత్రికలో తెలుగు రాష్ట్రాలలో బ్యూరోలు ,
జిల్లా స్టాపర్లు, నియోజకవర్గ మరియు మండల స్థాయి
పాత్రికేయులు కావలెను.
ఆసక్తి గలవారు సంప్రదించండి
9948814188 9985876888

Published From Nandyal : Cerculated in Nandyal,Kurnool,Kadapa,tirupathi,Prakasam, Krishna,Guntur,Nellore and All Distircts

సంపుటి - 02 సంచిక -283 | పేజీలు - 8 వెల - 03/- | బుధవారం 28 జనవరి 2026



## సీపీఎస్ఈ ఉద్యోగుల గ్రాట్యుటీ చెల్లింపుపై మార్గదర్శకాలు

గ్రాట్యుటీ గందరగోళానికి తెర..

రూ. 20 లక్షల పరిమితిపై కేంద్రం కొత్త మార్గదర్శకాలు

రూ. 20 లక్షల గరిష్ఠ పరిమితిపై నెలకొన్న గందరగోళానికి తెర

2018 మార్చి 29 నుంచి ఈ పరిమితి అన్ని సంస్థలకు తప్పనిసరి

–న్యూఢిల్లీ **జనవరి 27, (రిపబ్లిక్ న్యూస్)**
కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థల (సీపీఎస్ఈ) ఉద్యోగుల గ్రాట్యుటీ చెల్లింపులకు సంబంధించి కేంద్ర ప్రభుత్వం స్పష్టమైన, ఏకీకృత మార్గదర్శకాలను జారీ చేసింది. గ్రాట్యుటీ అర్హత, చెల్లింపు కాలపరిమితులు, రూ. 20 లక్షల గరిష్ఠ పరిమితి ఎప్పటి నుంచి వర్తిస్తుందనే మిగతా 2లో...

# పెండింగ్ ప్రాజెక్టులు పూర్తి చేద్దాం

## పెండింగ్ సాగునీటి ప్రాజెక్టుల పూర్తిపై సీఎం చంద్రబాబు

పడగొట్టినవి నిలబెడదాం: సీఎం

రాయలసీమ, ప్రకాశం జిల్లాల సమగ్రాభివృద్ధిపై ప్రధానంగా దృష్టి


500 లక్షల మెట్రిక్ టన్నుల ఉద్యాన ఉత్పత్తులే లక్ష్యంగా కార్యాచరణ

ప్రాధాన్యత క్రమంలో 20కి పైగా ప్రాజెక్టులను పూర్తి చేయాలని ఆదేశం

గత ప్రభుత్వంలో నిర్లక్ష్యానికి గురైన అన్నమయ్య ప్రాజెక్టు పునరుద్ధరణకు ప్రణాళికలు



అమరావతి, **జనవరి 27, (రిపబ్లిక్ న్యూస్):** రాష్ట్రంలో పెండింగులో ఉన్న సాగునీటి ప్రాజెక్టులను పూర్తి చేసి, గత ప్రభుత్వ హయాంలో నిర్లక్ష్యానికి గురైన నిర్మాణాలను పునరుద్ధరించాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధికారులను ఆదేశించారు. రాయలసీమ, ప్రకాశం, మార్కాపురం ప్రాంతాలను ప్రపంచంలోనే అతిపెద్ద ఉద్యాన క్లస్టర్‌గా అభివృద్ధి చేయడమే లక్ష్యంగా కార్యాచరణ సిద్ధం చేయాలని స్పష్టం చేశారు. మంగళవారం క్యాంపు కార్యాలయంలో 10 జిల్లాలను ఉద్యాన కేంద్రాలుగా మార్చే సమీకృత అభివృద్ధి ప్రణాళికలపై మంత్రులు, ఉన్నతాధికారులతో ఆయన ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు.
మిగతా 2లో...



# మదర్ ఆఫ్ ఆల్ డీల్స్

## ఢిల్లీలో చారిత్రక ఘట్టం..



- భారత్, యూరప్ సమాఖ్య మధ్య స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం ఖరారు
- 'మదర్ ఆఫ్ ఆల్ డీల్స్'గా అభివర్ణించిన ఈయూ కమిషన్ అధ్యక్షురాలు
- 18 ఏళ్ల సుదీర్ఘ చర్చల తర్వాత తుది రూపం
- భారత్ నుంచి 97 శాతం ఎగుమతులపై సుంకాల రద్దు
- వచ్చే ఏడాది నుంచి ఒప్పందం అమల్లోకి వచ్చే అవకాశం

–న్యూఢిల్లీ **జనవరి 27, (రిపబ్లిక్ న్యూస్)**
భారత్, యూరోపియన్ యూనియన్ (ఈయూ) మధ్య చారిత్రక స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం (ఎఫ్‌టీఏ) ఖరారైంది. 18 ఏళ్ల సుదీర్ఘ చర్చల తర్వాత కుదిరిన ఈ ఒప్పందాన్ని యూరోపియన్ కమిషన్ అధ్యక్షురాలు ఉర్సులా వాన్ డెర్ లేయెన్ 'మదర్ ఆఫ్ ఆల్ డీల్స్'గా అభివర్ణించారు. ఈరోజు న్యూఢిల్లీలోని హైదరాబాద్ హౌస్‌లో ప్రధాని నరేంద్ర మోదీ, ఈయూ కమిషన్ అధ్యక్షురాలు ఉర్సులా, కౌన్సిల్ ప్రెసిడెంట్ ఆంటోనియో కోస్టాలతో జరిగిన 16వ శిఖరాగ్ర సమావేశంలో ఈ ఒప్పందాన్ని అధికారికంగా ఖరారు చేశారు. ఈ ఒప్పందం ద్వారా భారత్ నుంచి జరిగే 97 శాతం ఎగుమతులపై సుంకాలు రద్దు కానున్నాయి. ముఖ్యంగా టెక్స్‌టైల్స్, రత్నాలు, లెదర్ వంటి రంగాలకు ఇది భారీ ఊతాన్ని ఇవ్వనుంది. అదే సమయంలో యూరప్ కార్లు,మిగతా 2లో...



## ఏపీకి రానున్న రాహుల్ గాంధీ...

షర్మిల ఆహ్వానానికి గ్రీన్ సిగ్నల్

ఉపాధి హామీ పరిరక్షణ ఉద్యమంలో పాల్గొనాలని రాహుల్‌కు ఆహ్వానం

వైఎస్సార్ పథకాన్ని ప్రారంభించిన బండ్లపల్లి నుంచే ఉద్యమం ప్రారంభం

ఏపీ కాంగ్రెస్ కమిటీ (ఏపీసీసీ) అధ్యక్షురాలు వైఎస్ షర్మిల ఢిల్లీలో ఏఐసీసీ అగ్రనేత, లోక్‌సభ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీతో భేటీ అయ్యారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ చేపట్టనున్న ఉద్యమంలో పాల్గొనాలని ఆమె చేసిన ఆహ్వానానికి రాహుల్ గాంధీ సానుకూలంగా స్పందించారు. ఏపీ పర్యటనకు వస్తానని, పార్టీ పోరాటంలో భాగస్వామ్యం అవుతానని ఆయన హామీ ఇచ్చినట్టు షర్మిల తెలిపారు.మిగతా 2లో...

## జోగి రమేశ్ ను కలిసిన కేతిరెడ్డి...

కూటమి ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు

ప్రభుత్వ తప్పులను ఎత్తిచూపుతున్నందుకు జోగి రమేశ్ ను జైల్లో పెట్టారన్న కేతిరెడ్డి

ప్రభుత్వ తప్పిదాలపై రమేశ్ పోరాటం చేస్తూనే ఉంటారని వ్యాఖ్య

తనపై ఉన్న కేసును కొట్టేయించుకోవాలని చంద్రబాబు చూస్తున్నారని విమర్శ

అమరావతి, **జనవరి 27, (రిపబ్లిక్ న్యూస్):**
మాజీ మంత్రి జోగి రమేశ్, ఆయన సోదరుడు జోగి రామును తప్పుడు కేసులతో అరెస్ట్ చేశారని వైసీపీ నేత, మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకట్రామిరెడ్డి తీవ్ర ఆరోపణలు చేశారు. ఈరోజు ఆయన జోగి రమేశ్ ను కలిశారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ, కూటమి ప్రభుత్వం తప్పులనుమిగతా 2లో...



## మోగిన మున్సిపల్ నగారా

116 మున్సిపాల్టీలు, 7 కార్పొరేషన్లు, 2,996 వార్డులు

ఫిబ్రవరి 11న ఒకే విడతలో ఎన్నికలు

ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు పోలింగ్

ఫిబ్రవరి 13న ఓట్ల లెక్కింపు

నేటి నుంచి 30 వరకు నామినేషన్ల స్వీకరణ

16న మేయర్, డిప్యూటీ మేయర్, చైర్మెన్, వైస్ చైర్మెన్ ఎన్నిక

తక్షణమే మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ అమలు

: షెడ్యూల్ విడుదల చేసిన ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని



**హైదరాబాద్ జనవరి 27, (రిపబ్లిక్ న్యూస్):**
రాష్ట్రంలో మున్సిపల్ ఎన్నికల నగారా మోగింది. రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని మంగళవారం హైదరాబాద్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో షెడ్యూల్ విడుదల చేశారు. అనంతరం ఎన్నికల ప్రక్రియను వివరించారు. రాష్ట్ర వ్యాప్తంగా 7 మున్సిపల్ కార్పొరేషన్లు, 116 మున్సిపాల్టీల్లోని 2,996 వార్డుల్లో ఒకే విడతలో ఫిబ్రవరి 11న ఎన్నికలు నిర్వహించబోతున్నట్టు చెప్పారు. ఉదయం 11 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు పోలింగ్,మిగతా 2లో...

# నేటి నుంచి పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలు

ఫిబ్రవరి 1న బడ్జెట్ ప్రవేశపెట్టనున్న ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్

కేంద్ర మంత్రి రాజ్‌నాథ్ సింగ్ నేతృత్వంలో అఖిలపక్ష సమావేశం

సభ సజావుగా సాగేందుకు సహకరించాలని ప్రభుత్వం విజ్ఞప్తి



–న్యూఢిల్లీ **జనవరి 27, (రిపబ్లిక్ న్యూస్):**నేటి నుంచి పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలు(2026-27) ప్రారంభం కానున్నాయి. రెండు విడతల్లో ఈ సమావేశాలు కొనసాగనున్నాయి. జనవరి 28 నుంచి ఫిబ్రవరి 13 వరకు మొదటి దశ సమావేశాలు, మార్చి 9 నుంచి ఏప్రిల్ 2 వరకు రెండో విడత సమావేశాలు జరగనున్నాయి. కాగా తొలిరోజు (బుధవారం) ఉభయ సభలను ఉద్దేశించి రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చేసే ప్రసంగంతో బడ్జెట్ సెషన్ ప్రారంభం కానుంది. ఫిబ్రవరి 1న ఉదయం 11 గంటలకు లోక్‌సభలోనేటి నుంచి పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలు ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ బడ్జెట్ ప్రవేశపెట్టనున్నారు. కాగా, పార్లమెంట్ చరిత్రలోనే తొలిసారి ఆదివారం బడ్జెట్‌ను ప్రవేశపెట్టబోతున్నారు.మిగతా 2లో...

## బ్యాంక్ ఉద్యోగుల సమ్మెతో స్తంభించిన బ్యాంకు కార్యకలాపాలు

వేతన సవరణ, ఐదురోజుల పనిదినాలు




న్యూఢిల్లీ, **జనవరి 27, (రిపబ్లిక్ న్యూస్):**
ఐదురోజుల పనిదినాలు అమలు చేయాలని డిమాండ్ చేస్తూ దేశంలోని ప్రభుత్వరంగ బ్యాంకు ఉద్యోగులు మంఘలవారందేశవ్యాప్తంగా సమ్మెకు దిగారు. ఆల్ ఇండియా బ్యాంక్ ఎంప్లాయీస్ అసోసియేషన్, బ్యాంక్ ఎంప్లాయీస్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా వంటి ఉద్యోగ సంఘాలు ఇచ్చిన పిలుపు మేరకు ఈ సమ్మె చేపట్టారు. దీంతో బ్యాంకులు మంగళవారం మూతపడ్డాయి. . చాలా కాలంగా పెండింగ్‌లో ఉన్న తమ ముఖ్యమైన డిమాండ్ల నెరవేర్చాలని బ్యాంకు ఉద్యోగుల సంఘాలు ఈ సమ్మెకు దిగాయి. బ్యాంకు ఉద్యోగుల డిమాండ్లలో ప్రధానంగా.. వారానికి ఐదు రోజుల పని దినాలు,మిగతా 2లో...

# కార్యకర్తలే అధినేతలు

## యువతకు పార్టీలో సముచిత స్థానం

అన్ని పదవుల్లో సామాజిక న్యాయసూత్రం

పార్లమెంటరీ కమిటీ శిక్షణ తరగతుల్లో లోకేశ్

అమరావతి, **జనవరి 27, (రిపబ్లిక్ న్యూస్):**
టీడీపీలో కార్యకర్తలే అధినేతలుగా ఉంటారని, పార్టీలో యువతకు తగిన అవకాశాలు కల్పించాల్సిన అవసరం ఉందని ఐటీ, విద్యా శాఖల మంత్రి నారా లోకేశ్ పేర్కొన్నారు. మంగళవారం టీడీపీ కేంద్ర కార్యాలయంలో పార్లమెంటరీ కమిటీల శిక్షణ తరగతుల కార్యక్రమంలో మంత్రి ప్రసంగించారు. అన్ని పదవుల్లో సామాజికన్యాయం చేయాల్సిన బాధ్యత పార్టీపై ఉందన్నారు. మహిళలను గౌరవించాలని, 33 శాతం పదవులు వారికి కేటాయించి ప్రోత్సహిస్తున్నామని తెలిపారు. కూటమి ప్రభుత్వం
అన్నదాతకు అండగా నిలుస్తోందన్నారు. రైతులకు ఏ కష్టం వచ్చినా ముందుండి సహాయం అందిస్తామని ఆయన హామీ ఇచ్చారు. పార్టీ అంటే కమిట్మెంట్ ఉన్నవారికే కమిటీల్లో బాధ్యతలు అప్పగించామని, 83 శాతం మంది కొత్తవారికి పార్లమెంటరీ కమిటీల్లో చోటు కల్పించామనిమిగతా 2లో...



# మదర్ ఆఫ్ ఆల్ డీల్స్

(మొదటి పేజీ తరువాయి)

యంత్ర పరికరాలకు భారత మార్కెట్‌లోకి ప్రవేశం సులభతరం అవుతుంది. "ఈరోజు యూరప్, భారత్ చరిత్ర సృష్టిస్తున్నాయి. మేం 'మదర్ ఆఫ్ ఆల్ డీల్స్'ను ముగించాం. ఇరుపక్షాలకు ప్రయోజనం చేకూర్చేలా 200 కోట్ల మంది ప్రజలతో స్వేచ్ఛా వాణిజ్య క్షేత్రాన్ని సృష్టించాం" అని ఉర్సులా 'ఎక్స్' వేదికగా తెలిపారు. ఈ ఒప్పందం రెండు ప్రపంచ దిగ్గజాల మధ్య భాగస్వామ్యానికి చక్కటి ఉదాహరణ అని ప్రధాని నరేంద్ర మోదీ ప్రశంసించారు. వాణిజ్యంతో పాటు రక్షణ, భద్రత, వాతావరణ మార్పులు, కీలక సాంకేతికతలు వంటి అంశాలపై కూడా ఇరుపక్షాలు దృష్టి సారించాయి. అమెరికా, చైనాలపై ఆధారపడటాన్ని తగ్గించుకుని, ఇతర ప్రాంతాలతో సంబంధాలను బలోపేతం చేసుకోవాలని చూస్తున్న ఐరోపాకు ఈ ఒప్పందం వ్యూహాత్మకంగా చాలా కీలకం. ఈ ఒప్పందం వచ్చే ఏడాది నుంచి అమల్లోకి వస్తుందని అంచనా వేస్తున్నారు.

# జోగి రమేశ్ ను కలిసిన కేతిరెడ్డి...

(మొదటి పేజీ తరువాయి)

ఎత్తిచూపుతున్నందుకు 83 రోజులు జైల్లో పెట్టారని, చంద్రబాబు సర్కార్ వచ్చిన తర్వాత తప్పుడు కేసులు పెట్టి అందరినీ ఇబ్బంది పెడుతోందని మండిపడ్డారు."జోగి రమేశ్ ను కలిసేందుకు ఆసుపత్రికి వెళ్లిన కుటుంబ సభ్యులపైనా కేసు పెట్టారు. రాష్ట్రంలో లా అండ్ ఆర్డర్ ఎలా ఉందో అంతా చూస్తున్నారు. మర్డర్లు చేసిన వారిపై కేసు పెట్టడం లేదు. కోడిని, గొర్రెలను కోసిన వారిపై తప్పుడు కేసులు పెడుతున్నారు. అక్రమంగా జైళ్లకు పంపిస్తే రెట్టించిన ఉత్సాహంతో మావాళ్లు పనిచేస్తారు. కూటమి ప్రభుత్వం తప్పిదాలపై జోగి రమేశ్ పోరాటం చేస్తూనే ఉంటారు" అని కేతిరెడ్డి అన్నారు.

"ధర్మవరంలో 70 శాతం కల్తీ మద్యం దొరుకుతోంది. కల్తీ మద్యం తయారు చేసేది నీ జిల్లా నుంచే చంద్రబాబు. బెల్టుషాపులు లేకుండా చేస్తానన్నావ్. కానీ ఇప్పుడు ఊరికి నాలుగు బెల్టు షాపులు ఉన్నాయి. వేలంపాటలో బెల్ట్ షాపులు పాడుకుంటున్నారు. గిట్టుబాటు కావడం కోసం కల్తీ మద్యం అమ్ముతున్నారు. కొన్ని రోజుల క్రితం కడప జిల్లాలో ఇద్దరు చనిపోయారు.

మిస్టేక్ ఆఫ్ ఫ్యాక్ట్స్ కింద తనపై ఉన్న కేసును కొట్టేయించుకోవాలని చంద్రబాబు చూస్తున్నాడు. చంద్రబాబుపై ఉన్న కేసులను మిస్టేక్ ఆఫ్ ఫ్యాక్ట్స్ అని ఎలా తొలగిస్తున్నారు?" అని ప్రశ్నించారు.

"చట్టం అందరికీ ఒకటే. కేసులు తీసేయించుకోవాలని చూస్తున్న ప్రయత్నంపై అప్పీల్‌కు వెళతాం. మద్యం సీసాలపై క్యూఆర్ కోడ్ మేం అధికారంలో ఉన్నప్పుడే తెచ్చాం. మంచి మద్యం ఇస్తానని చంద్రబాబు చెబితే అందరూ ఈలలు వేశారు. మంచి విద్య, వైద్యం ఇస్తామని జగన్ చెప్పితే ఎవరూ చప్పట్లు కొట్టలేదు. నేను ఇది చేశానని చెప్పి గడప గడపకు వెళ్లాలంటే ధైర్యం కావాలి. జగన్ ఎమ్మెల్యేలందరినీ ప్రజల ఇళ్ల వద్దకు పంపించారు. నాపై ఆరోపణలకు ఎందుకు ఆధారాలు చూపలేకపోతున్నారు. చేతనైతే వాటిపై చర్యలు తీసుకోండి" అని సవాల్ విసిరారు."తిరుపతి లడ్డూలో పందికొవ్వు కలిపారని సీఎం, డిప్యూటీ సీఎం ప్రచారం చేశారు. ఈ రోజు లడ్డూలో అలాంటిదేమీ లేదని తేలింది. తాము ఒకటి చేయాలనుకుంటే మరొకటి జరిగిందని కూటమి నేతలు బాధపడుతున్నారు. ఇలాంటి దుష్ప్రచారాలు చేసేవాడు హిందూమతాన్ని కాపాడతాడా? నకిలీ మద్యం విషయంలో తప్పుడు ఆధారాలతో బురదజల్లారు. దీనిపై లీగల్‌గా ఫైట్ చేస్తాం. మమ్మల్ని ఇబ్బంది పెట్టినవారిని ఎవరినీ వదలం" అని హెచ్చరించారు.

# ఏపీకి రానున్న రాహుల్ గాంధీ...

(మొదటి పేజీ తరువాయి)

మంగళవారం ఢిల్లీలోని 10 జనపథ్‌లో ఉన్న రాహుల్ గాంధీ నివాసంలో ఈ సమావేశం జరిగింది. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని పరిరక్షించాలని డిమాండ్ చేస్తూ రాష్ట్రవ్యాప్త ఉద్యమం చేపట్టాలని కాంగ్రెస్ నిర్ణయించింది. ఈ ఉద్యమంలో పాల్గొనాల్సిందిగా షర్మిల రాహుల్‌ను కోరారు. ఇందుకు రాహుల్ అంగీకరించారని, త్వరలోనే ఏపీకి వస్తానని మాట ఇచ్చారని ఆమె ఒక ప్రకటనలో పేర్కొన్నారు.వచ్చే నెల 2వ తేదీతో ఉపాధి హామీ పథకం ప్రారంభమై 20 ఏళ్లు పూర్తికానుంది. ఈ నేపథ్యంలో, దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర రెడ్డి ఈ పథకాన్ని లాంఛనంగా ప్రారంభించిన అనంతపురం జిల్లా బండ్లపల్లి గ్రామం నుంచే ఈ ఉద్యమాన్ని ప్రారంభించనున్నట్టు షర్మిల వివరించారు. ఇందుకు సంబంధించిన కార్యాచరణను సిద్ధం చేస్తున్నామని ఆమె వెల్లడించారు.

# బ్యాంక్ ఉద్యోగుల సమ్మెతో స్తంభించిన బ్యాంకు కార్యకలాపాలు

(మొదటి పేజీ తరువాయి)

వేతనాల పెంపు, పెన్షన్ సంస్కరణలు, 12వ ద్వైపాక్షిక వేతన ఒప్పందం పూర్తిగా అమలు కావాలన్నవి ఉన్నాయి. అంతేకాదు, ప్రభుత్వ బ్యాంకుల ప్రైవేటీకరణకు నిరసన, ఆటోమేషన్, ఔట్‌సోర్సింగ్ వల్ల ఉద్యోగాలపై వస్తున్న ముప్పు, పని ఒత్తిడి తగ్గించాలని, మెరుగైన వర్కింగ్ కండిషన్స్ ఉండాలని, సిబ్బంది కొరత తీర్చాలని, పాత పెన్షన్ స్కీమ్ పునరుద్ధరణ లేదా మెరుగైన పెన్షన్ బెనిఫిట్స్ ఇవ్వాలని బ్యాంకు ఉద్యోగులు కోరుతున్నారు. ఈ డిమాండ్లపై జరిపిన చర్చలు ఫలించకపోవడంతో ఒక రోజు దేశవ్యాప్త సమ్మెకు దిగారు. సమ్మె కారణంగా దేశంలోని దాదాపు అన్ని పబ్లిక్ సెక్టర్ బ్యాంకుల శాఖలు మూసివేశారు. దీంతో బ్యాంకు ఖాతా దార్లకు పరిమిత సేవలు మాత్రమే ఇవాళ అందుబాటులో ఉన్నాయి.

ఫలితంగా దేశ వ్యాప్తంగా బ్యాంకు ఖాతాదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ముఖ్యంగా వ్యాపారులు, పెన్షనర్లు, విద్యార్థులు ఇబ్బందులు పడ్డారు

# మోగిన మున్సిపల్ నగారా

(మొదటి పేజీ తరువాయి)

13న ఓట్ల లెక్కింపు చేపట్టనున్నామని వివరించారు. నేటి నుంచి 30 వరకు నామినేషన్లను స్వీకరిస్తామన్నారు. జనవరి 31న నామినేషన్ల పరిశీలన, ఫిబ్రవరి 3న తుది అభ్యర్థుల జాబితా విడుదల కానుంది. పోలింగ్‌లో ఏవైనా అవాంతరాలు జరిగితే 12న రీ పోలింగ్ నిర్వహిస్తామని తెలిపారు. ఫిబ్రవరి 14న మేయర్, డిప్యూటీ మేయర్, చైర్మెన్, వైస్ చైర్మెన్ ఎన్నిక కోసం సంబంధిత కలెక్టర్ నియమించిన అధికారి ప్రత్యేక సమావేశం కోసం నోటిఫికేషన్ విడుదల చేస్తారని వివరించారు. ఫిబ్రవరి 16న ప్రమాణ స్వీకారం అనంతరం ఎన్నిక నిర్వహిస్తారనీ, ఏదైనా కారణం చేత ఎన్నిక వీలు కాకుంటే మరుసటి రోజు ఫిబ్రవరి 17న నిర్వహిస్తామని చెప్పారు.ఎన్నికలు జరుగుతున్న మున్సిపల్ కార్పొరేషన్లు, మున్సిపాలిటీల్లో 8,203 పోలింగ్ స్టేషన్లు ఏర్పాటు చేసినట్టు ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని తెలిపారు. 52.43 లక్షల మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకుంటారని వివరించారు. ఇందులో 25.62 మంది పురుష ఓటర్లు, 26.80 మంది మహిళా ఓటర్లు, 640 మంది ఇతరులు ఉన్నారని తెలిపారు. బ్యాలెట్ పేపర్ విధానంలో జరుగుతున్న ఎన్నికల నిర్వహణకు 16,031 బ్యాలెట్ బాక్స్‌లు, 137 స్ట్రాంగ్ రూంలను ఏర్పాటు చేశామన్నారు. అలాగే 136 లెక్కింపు కేంద్రాలను సిద్ధం చేశామన్నారు. పోలింగ్ నిర్వహణకు 742 మంది జోనల్ అధికారులు, 279 ఎఫ్ఎస్‌టీ, 381 ఎస్ఎస్‌టీ టీంలను ఏర్పాటు చేశామని తెలిపారు. 1,379 మంది రిటర్నింగ్ అధికారులు, 1,547 మంది అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులు, 9,560 మంది పోలింగ్ ఆఫీసర్స్, 31,428 మంది అసిస్టెంట్ పోలింగ్ ఆఫీసర్లు మొత్తం 45,316 మంది ఎన్నికల విధుల్లో పాల్గొంటారని చెప్పారు. ప్రశాంత వాతావరణంలో స్వేచ్ఛగా ఎన్నికలు నిర్వహిం చేందుకు ఓటర్లు, పోటీచేసే అభ్యర్థులు సహకరిం చాలని విజ్ఞప్తి చేశారు. ఓటర్లందరూ పోలింగ్‌లో స్వచ్ఛందంగా పాల్గొనాలని రాణి కుముదిని పిలుపు నిచ్చారు.

## ఇదీ షెడ్యూల్

జనవరి 28 నుంచి 30వరకు నామినేషన్లు

జనవరి 31న పరిశీలన

ఫిబ్రవరి 3న ఉపసంహరణ అనంతరం తుది జాబితా..

ఫిబ్రవరి 11న ఒకే విడతలో పోలింగ్

రీపోలింగ్ ఎక్కడైనా ఉంటే ఫిబ్రవరి 12న..

ఫిబ్రవరి 13న ఓట్ల లెక్కింపు

16న మేయర్, డిప్యూటీ మేయర్, చైర్మెన్, వైస్ చైర్మెన్ ఎన్నిక

అనివార్య కారణాలతో ఈ ఎన్నికలు ఎక్కడైనా జరగకుంటే ఫిబ్రవరి 17న నిర్వహిస్తారు




# పెండింగ్ ప్రాజెక్టులు పూర్తి చేద్దాం

(మొదటి పేజీ తరువాయి)

గత ప్రభుత్వం సాగునీటి రంగాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేసిందని, అనేక ప్రాజెక్టులను పెండింగ్‌లో పెట్టిందని ఈ సమావేశంలో మంత్రులు నిమ్మల రామానాయుడు, పయ్యావుల కేశవ్ ప్రస్తావించారు. దీనిపై స్పందించిన ముఖ్యమంత్రి, 10 జిల్లాల పరిధిలో ప్రాధాన్యతా క్రమంలో ప్రాజెక్టుల నిర్మాణం చేపట్టాలని ఆదేశించారు. తక్కువ నిధులతో త్వరగా పూర్తయ్యే వాటికి తొలి ప్రాధాన్యం ఇవ్వాలన్నారు.

ఈ ఏడాదిలోనే వెలిగొండ ప్రాజెక్టును పూర్తి చేయాలని, గత ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల కొట్టుకుపోయిన అన్నమయ్య ప్రాజెక్టు పునరుద్ధరణకు వెంటనే ప్రణాళికలు సిద్ధం చేయాలని సూచించారు. గాలేరు-నగరి ద్వారా కృష్ణా జలాలను కడప వరకు తీసుకెళ్లే అంశంపై దృష్టి సారించాలన్నారు.

మొత్తంగా 20కి పైగా ప్రాజెక్టులను పూర్తి చేయడం ద్వారా కొత్తగా 8.87 లక్షల ఎకరాల ఆయకట్టుకు, మరో 4.30 లక్షల ఎకరాల స్థిరీకరణకు నీరందించవచ్చని అధికారులు సీఎంకు వివరించారు. ఇదే సమయంలో ఉత్తరాంధ్ర జిల్లాల్లోనూ ప్రాజెక్టులు చేపట్టాలని, పోలవరం ఎడమ కాలువ పనులు పూర్తయితే గోదావరి జలాలను ఉత్తరాంధ్ర వరకు తీసుకెళ్లి, పోలవరం-వంశధార నదుల అనుసంధానం చేపట్టవచ్చని చంద్రబాబు దిశానిర్దేశం చేశారు.

**ప్రపంచస్థాయి ఉద్యాన హబ్‌గా రాయలసీమ**

ఈ ప్రాజెక్టులు పూర్తయితే రాయలసీమ, ప్రకాశం, మార్కాపురం జిల్లాల్లో ఉద్యాన పంటల సాగు గణనీయంగా పెరుగుతుందని మంత్రి అచ్చెన్నాయుడు అభిప్రాయపడ్డారు. గ్లోబల్ మార్కెట్‌లో డిమాండ్‌కు అనుగుణంగా 500 లక్షల మెట్రిక్ టన్నుల ఉత్పత్తులను పండించడమే లక్ష్యంగా పెట్టుకోవాలని సీఎం సూచించారు. రాష్ట్రంలోని 10 జిల్లాల్లో 201 క్లస్టర్లు, 303 మండలాల్లో ఉద్యాన పంటల అభివృద్ధికి ప్రతిపాదనలు సిద్ధం చేసినట్లు అధికారులు తెలిపారు. మూడేళ్లలో ఉద్యాన సాగు విస్తీర్ణాన్ని 8.41 లక్షల హెక్టార్ల నుంచి 14.41 లక్షల హెక్టార్లకు పెంచేలా ప్రణాళికలు రూపొందించారు. దుబాయ్‌కి చెందిన డీపీ వరల్డ్ సంస్థ ఏపీలో ఉద్యాన క్లస్టర్ ఏర్పాటుకు ముందుకొచ్చిందని సీఎం వెల్లడించారు.అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా ఎకోసిస్టమ్ అభివృద్ధి చేయాలని, ఇందుకు అవసరమైన గ్రామీణ రహదారుల నెట్‌వర్క్, లాజిస్టిక్స్, మార్కెట్, గ్లోబల్ కనెక్టివిటీపై దృష్టి పెట్టాలని ఆదేశించారు.ఈ బృహత్తర ప్రణాళికల అమలుకు పూర్వోదయ, సాస్కీ, రాష్ట్ర ప్రభుత్వ నిధులను సమన్వయం చేసుకోవాలని సీఎం స్పష్టం చేశారు. ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు, పోర్ట్ కనెక్టివిటీ, గోదాములు, కోల్డ్ చైన్ వంటి మౌలిక వసతుల కల్పనకు ప్రణాళికలు రూపొందించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్, వివిధ శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

**10 జిల్లాల్లో ప్రాధాన్యత క్రమంలో పూర్తి చేయనున్న ఇరిగేషన్ ప్రాజెక్టుల వివరాలు:**

- వెలిగొండ ప్రాజెక్ట్
- కొరిశపాడు లిఫ్ట్ ఇరిగేషన్ స్కీం
- పాలేరు రిజర్వాయర్
- మల్లెమడుగు లిఫ్ట్-రిజర్వాయర్
- శ్రీ బాలాజీ రిజర్వాయర్
- క-ప్పం బ్రాంచ్ కెనాల్
- పుంగనూరు బ్రాంచ్ కెనాల్
- మూలపల్లి లిఫ్ట్ ఇరిగేషన్ స్కీం
- హంద్రీ-నీవా ప్రధాన కాల్వ పనులు
- అట్లూరుపాడు-మేర్లపాక ఎస్ఎస్ఎల్సీ
- నీవా బ్రాంచ్ కెనాల్ పనులు
- జీడిపల్లి-భైరవా-తిప్ప లిఫ్ట్ ఇరిగేషన్ పథకం
- జీడిపల్లి-అప్పర్ పెన్నార్ ఎత్తిపోతలు
- అనంతలో కమ్యూ-టీ మైక్రో ఇరిగేషన్ ప్రాజెక్ట్
- మడకశిర బ్రాంచ్ కెనాల్ విస్తరణ పనులు
- పేరూరు లిఫ్ట్ ఇరిగేషన్ స్కీం
- కడప, కోడూరు వరక- గాలేరు-నగరి సుజల స్రవంతి
- అన్నమయ్య ప్రాజెక్ట్ల పునరుద్ధరణ పనులు
- పశ్చిమ కర్నూలుక- నీళ్లిచ్చేలా వేదవతి-అలగనూరు-గాజులదిన్నె ప్రాజెక్ట్లు
- ఏడు జిల్లాల్లో 1,011 మైనర్ ఇరిగేషన్ చెరువుల అభివృద్ధి

# సీపీఎస్ఈ ఉద్యోగుల గ్రాట్యుటీ చెల్లింపుపై మార్గదర్శకాలు

(మొదటి పేజీ తరువాయి)

అంశాలపై నెలకొన్న గందరగోళానికి తెరదించుతూ కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ పరిధిలోని డిపార్ట్‌మెంట్ ఆఫ్ పబ్లిక్ ఎంటర్‌ప్రైజెస్ ఒక ఆఫీస్ మెమోరాండం విడుదల చేసింది.గ్రాట్యుటీ చెల్లింపుల చట్టం-1972కు చేసిన సవరణల నేపథ్యంలో 2017, 2018లో జారీ చేసిన పలు సూచనలను, వివరణలను క్రోడీకరించి ఈ తాజా మార్గదర్శకాలను రూపొందించినట్లు డీపీఈ తెలిపింది. సీపీఎస్ఈలలో పనిచేస్తున్న ఎగ్జిక్యూటివ్‌లు, నాన్-ఎగ్జిక్యూటివ్‌లు సహా అందరు ఉద్యోగులకు ఈ నిబంధనలు వర్తిస్తాయని పేర్కొంది.

**2018 మార్చి 29 నుంచి రూ. 20 లక్షలు తప్పనిసరి**

గ్రాట్యుటీ చెల్లింపు చట్టం-1972కు 2018లో సవరణలు చేసి, గ్రాట్యుటీ గరిష్ఠ పరిమితిని రూ. 10 లక్షల నుంచి రూ. 20 లక్షలకు పెంచుతూ కేంద్ర కార్మిక మరియు ఉపాధి మంత్రిత్వ శాఖ నోటిఫికేషన్ జారీ చేసింది. ఈ సవరించిన నిబంధనలు 2018 మార్చి 29 నుంచి అమల్లోకి వచ్చాయి. దీని ప్రకారం 2018 మార్చి 29 లేదా ఆ తర్వాత ఉద్యోగ విరమణ చేసిన లేదా గ్రాట్యుటీకి అర్హులైన సీపీఎస్ఈ ఉద్యోగులందరికీ రూ. 20 లక్షల గరిష్ఠ పరిమితి వర్తిస్తుంది. ఇది చట్టబద్ధమైన నిబంధన కాబట్టి, సంస్థల ఆర్థిక పరిస్థితితో సంబంధం లేకుండా ఈ మొత్తాన్ని తప్పనిసరిగా చెల్లించాలని డీపీఈ తన మెమోరాండంలో స్పష్టం చేసింది.

**గత కాలానికి వర్తించే నిబంధనలు**

అయితే, 2017 జనవరి 1 నుంచి 2018 మార్చి 28 మధ్య కాలానికి సంబంధించిన గ్రాట్యుటీ చెల్లింపులు ఆయా సంస్థల ఆర్థిక స్థోమతపై ఆధారపడి ఉంటాయని కేంద్రం స్పష్టం చేసింది. 2017లో జారీ చేసిన మార్గదర్శకాల ప్రకారం ఈ కాలంలో ఐడీఏ పే స్కేల్‌లో వేతన సవరణ పొందిన ఎగ్జిక్యూటివ్‌లు, నాన్-యూనియనైజ్డ్ సూపర్‌వైజర్లకు వారి సంస్థ ఆర్థిక భారాన్ని మోయగలదా? లేదా? అనే అంశాన్ని బట్టి గ్రాట్యుటీ చెల్లింపులు జరపడానికి అనుమతించారు.

**7వ వేతన సంఘం సిఫార్సులు వర్తించవు**

సీపీఎస్ఈ ఉద్యోగులలో తరచూ తలెత్తే ఒక ముఖ్యమైన అనుమానాన్ని కూడా డీపీఈ నివృత్తి చేసింది. 7వ కేంద్ర వేతన సంఘం సిఫార్సుల మేరకు కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు గ్రాట్యుటీ పరిమితిని 2016 జనవరి 1 నుంచి రూ. 10 లక్షల నుంచి రూ. 20 లక్షలకు పెంచారు. అయితే, ఈ పెంపు సీపీఎస్ఈ ఉద్యోగులకు వర్తించదని కేంద్రం తేల్చి చెప్పింది. సీపీఎస్ఈ ఉద్యోగులు ఈ ప్రయోజనాన్ని 2016 జనవరి 1 నుంచి క్లెయిమ్ చేసుకోవడానికి వీలులేదని స్పష్టం చేసింది.ఈ ఏకీకృత మార్గదర్శకాలను అన్ని సీపీఎస్ఈలు కచ్చితంగా పాటించేలా చూడాలని, వాటి పరిధిలోని సంస్థలకు ఈ సమాచారాన్ని చేరవేయాలని అన్ని పరిపాలనా మంత్రిత్వ శాఖలను, విభాగాలను డీపీఈ ఆదేశించింది.

# నేటి నుంచి పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలు

(మొదటి పేజీ తరువాయి)

కేంద్ర ఆర్థిక మంత్రిగా నిర్మలా సీతారామన్ వరుసగా తొమ్మిదో సారి బడ్జెట్‌ను ప్రవేశపెట్టనున్నారు. అయితే ఫిబ్రవరి 2 నుంచి 4 వరకు రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యావాదాలు తెలిపే తీర్మానంపై చర్చ సాగే అవకాశం ఉంది. మరోవైపు ఎన్నికలు ముగిసిన తరువాత వస్తున్న పూర్తి స్థాయి బడ్జెట్ కావడంతో సామాన్యుల నుంచి పారిశ్రామికవేత్తల వరకు అందరూ బడ్జెట్‌పై భారీ ఆశలు పెట్టుకున్నారు.

**గవర్నర్ల తీరు, ఉపాధి హామీ, సర్‌వీ, యూజీసీ నిబంధనలపై చర్చకు ప్రతిపక్షాల పట్టు**

ఈ బడ్జెట్ సమావేశాల్లో గవర్నర్ల తీరు, ఉపాధి హామీ చట్టం పునరుద్ధరణ, స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్(సర్), యూజీసీ నూతన మార్గదర్శకాలు, కొత్త విదేశాంగ విధానం, ఇతర అంశాలపై చర్చకు ప్రతిపక్షాలు పట్టుబట్టాయి. ఉపాధి హామీని దెబ్బతీయడం, కార్మిక కోడ్‌లను విధించడం, లక్షలాది మంది ఓటర్లను మినహాయించిన ఓటర్ల జాబితాను తీవ్రంగా సమీక్షించడం, అమెరికా నిరంకుశ జోక్యాలను ప్రశ్నించని బలహీనమైన విదేశాంగ విధానం, కేంద్రం కొనసాగించిన సమాఖ్య వ్యతిరేక విధానాలు, రాష్ట్రాలపై ఆర్థిక ఒత్తిడి, గవర్నర్ల దుర్వినియోగం, ఈయూతో స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం ప్రభావం, ఆర్థిక వ్యవస్థపై అమెరికా విధించిన 50శాతం సుంకం వంటి అంశాలపై పార్లమెంటులో చర్చ జరగాలని ప్రతిపక్ష పార్టీలు డిమాండ్ చేశాయి. కేంద్ర రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అధ్యక్షతన మంగళవారం జరిగిన అఖిలపక్ష సమావేశంలో ముఖ్యమైన అంశాలపై చర్చ జరగాలని ప్రతిపక్షాలు డిమాండ్ చేశాయి.

ఈ సందర్భంగా సర్‌పై వివరణాత్మక చర్చకు కాంగ్రెస్, టీఎంసీ, వామపక్ష పార్టీలు డిమాండ్ చేశాయి. ఓటు చోరీ, సర్, రైతుల ధాన్యం సేకరణ, ఉపాధి హామీ పునరుద్ధరణ, ఇతర అంశాలపై చర్చించాలని కాంగ్రెస్ పట్టుబట్టింది. కేంద్ర, రాష్ట్ర సంబంధాలపై, ప్రతిపక్ష పాలిత రాష్ట్రాల్లో గవర్నర్లు దుర్వినియోగం చేస్తున్నారనే ఆరోపణలపై డీఎంకే, టీఎంసీ, వామపక్ష పార్టీలు డిమాండ్ చేశాయి. అలాగే ఉన్నత విద్యా సంస్థల్లో కుల ఆధారిత వివక్షను పరిష్కరించే లక్ష్యంతో యూజీసీలో తెచ్చిన కొత్త నిబంధనలపై కూడా పలువురు సభ్యులు ఆందోళన వ్యక్తం చేశారు. మరోవైపు ఎన్డీఏ కూటమిలో భాగస్వామిగా ఉన్న టీడీపీ అమరావతి రాజధాని బిల్లు అంశాలన్నీ లేవనెత్తింది. భారత్ ఈయూ స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం, 16 ఏండ్లలోపు వారికి సోషల్ మీడియా వాడకంపై నిషేధం విధించాలని కూడా పలు పార్టీల ఎంపీలు కేంద్రాన్ని కోరారు. అయితే సమావేశాలకు సంబంధించి ప్రభుత్వ వ్యవహారాల ఎజెండాను ఇవ్వకపోవడంపై సీపీఐ(ఎం) ఎంపీ జాన్ బ్రిట్టాస్, కాంగ్రెస్ ఎంపీ జైరాం రమేష్ ఇతర సభ్యులు అభ్యంతరం తెలిపారు.

# కార్యకర్తలే అధినేతలు






(మొదటి పేజీ తరువాయి)

మంత్రి వెల్లడించారు. పార్టీనే అందరికీ అధినాయకత్వం అని పేర్కొన్న లోకేష్.. సేనాధిపతి చంద్రబాబుకి తామందరం సైనికులమని చెప్పుకొచ్చారు. మడమ తిప్పటం, మాట మార్చటం తెలుగుదేశం రక్తంలోనే లేదన్నారు. చేసిన పనులు చెప్పుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. మారుతున్న కాలానికి అనుగుణంగా పార్టీలో మార్పులు తీసుకురావాలని, గ్రామ పార్టీ అధ్యక్షుడు పొలిట్ బ్యూరో స్థాయికి చేరేలా సంస్కరణలు చేపట్టామని తెలిపారు. కింది స్థాయి నుంచి పైస్థాయి వరకు యువతకు ప్రాధాన్యత అవసరమని చెప్పుకొచ్చారు. జనాభా దామాషా ప్రకారం అన్ని కులాలకు పదవుల్లో ప్రాధాన్యం ఇస్తున్నామని మంత్రి లోకేశ్ వివరించారు. తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయం ఎన్టీఆర్ భవన్‌లో పార్లమెంటరీ కమిటీలకు శిక్షణ తరగతులు ప్రారంభమయ్యాయి. మంగళవారం ఉదయం జాతీయ ప్రధాన కార్యదర్శి, మంత్రి నారా లోకేశ్ ఈ కార్యక్రమాన్ని మొదలుపెట్టారు. ఉదయాన్నే ఎన్టీఆర్ భవన్‌కు చేరుకున్న లోకేశ్.. పార్లమెంటరీ కమిటీ సభ్యులను స్వయంగా ఆహ్వానించారు. ప్రతి సభ్యుడితో దాదాపు రెండు గంటల పాటు ఓపికగా ఫొటోలు దిగారు. ఆ తర్వాత ఎన్టీఆర్ విగ్రహానికి నివాళులర్పించి శిక్షణ తరగతులను ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు కూడా హాజరయ్యారు.

ఈ కార్యక్రమంలో మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, కార్పొరేషన్ చైర్మన్‌లు తదితర ప్రముఖ నేతలు పాల్గొన్నారు. మధ్యాహ్నం సచివాలయ కార్యక్రమాలను రద్దు చేసుకుని సీఎం చంద్రబాబు నాయుడు పార్టీ కార్యాలయానికి చేరుకున్నారు. పార్టీ లక్ష్యాలు, నాయకత్వ లక్షణాలు, తాజా రాజకీయ పరిణామాలపై సీనియర్ నేతలు క్లాసులు నిర్వహించనున్నారు. సాయంత్రం వరకు పార్టీ సీనియర్ నేతలు పార్లమెంటరీ కమిటీలకు శిక్షణ ఇవ్వనున్నారు. ముగింపు సమావేశంలో కమిటీలకు ముఖ్యమంత్రి చంద్రబాబు దిశానిర్దేశం చేయనున్నారు.

# ఆటో డ్రైవర్లకు అవగాహన



**గుత్తి జనవరి 27 (రిపబ్లిక్ న్యూస్ )** అనంతపురం జిల్లా గుత్తి పట్టణం నందురోడ్డు భద్రత వారోత్సవాల్లో భాగంగా గుత్తి లోని గాంధీ సర్కిల్ నందు సిఐ రామారావు ఆదేశాల మేరకు ఎస్సై అమీర్ ఖాన్ ఆధ్వర్యంలో ఆటో డ్రైవర్లకు అవగాహన సదస్సు ఏర్పాటు చేయడమైనది ఈ సందర్భంగా ఎస్సై అమీర్ ఖాన్ మాట్లాడుతూ ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ వాడాలని కార్లలో ప్రయాణించే వారు తప్పనిసరిగా సీటు బెల్టు ధరించాలి అని అతివేగం, మద్యం సేవించి వాహనం నడప రాదని,పాదచారులు రోడ్డు దాటడానికి జీబ్రా క్రాసింగ్, ఫుటోవర్ బ్రిడ్జిలను (ఎఫ్ఎబీఎస్) మాత్రమే ఉపయోగించాలి అని డ్రైవింగ్ చేసే సమయంలో మొబైల్ ఫోన్ వాడకాన్ని పూర్తిగా నివారించాలి అని, రోడ్డు భద్రత నియమాలను పాటించాలని పిలుపునివ్వడం జరిగినది ఈ కార్యక్రమంలో ఆటో డ్రైవర్లు స్థానిక ప్రజలు గుత్తి పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొనడం జరిగినది.

# జిల్లా వాహన డీలర్ల సమావేశం నిర్వహణ

## పాల్గొన్న ఉప రవాణాకమిషనర్ ఎం వీర్రాజు



**అనంతపురం రవాణా, జనవరి 27,(రిపబ్లిక్ న్యూస్)** జిల్లాలో గల అందరు వాహన డీలర్లతో మంగళవారంఉప రవాణాకమిషనర్ వారి కార్యాలయంలో సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఉప రవాణా కమిషనర్ వీర్రాజు మాట్లాడుతూ జీవిత కాల పన్ను చెల్లించే వాహనాల పై 13.01.26 నుండి జీవిత కాల పన్ను పై 10 శాతం రోడ్ సేఫ్టీ సెస్ ను వసూలు చేయాలని తెలియజేశారు. అందులో భాగంగా 01.01.26 నుండి అన్ని ట్రాన్స్పోర్ట్ వాహనాలకు వెహికల్ లోకేషన్ ట్రాకింగ్ డివైస్ అమరిక గూర్చి ఉప రవాణా కమిషనర్ ఎం వీర్రాజు వివరించారు.అదేవిధంగా వాహన రిజిస్ట్రేషన్ ప్రక్రియ లో పెండింగ్ వివరాలను రివ్యూ చేయడమైనది. ముఖ్యంగా వాహన రిజిస్ట్రేషన్ సమయంలో రవాణా శాఖ సిబ్బంది పేరిట అదనపు వసూళ్లు చేస్తే ఆయా డీలర్ల యొక్క లైసెన్సులను సస్పెండ్ చేయడం జరుగుతుందని తెలియజేసారు. ఎవరైనా వాహన డీలర్లు, రవాణా శాఖ సిబ్బంది పేరిట అదనపు వసూళ్లు చేస్తే 085542 44383 నెంబర్ కు ఫోన్ చేసి, తగిన ఆధారాలతో నేరుగా ఫిర్యాదు చేయవచ్చని ఉప రవాణా కమిషనర్ ఈ ప్రకటనలో తెలియజేశారు. జిల్లాలోని అన్ని వాహన షో రూమ్ లలో పైన తెలిపిన నంబర్ వాహన కొనుగోలుదారులకు స్పష్టంగా కనబడేట్లు ఉంచాలని కోరారు.ఈ సమావేశంలో ఆర్టీవో సురేష్ నాయుడు, రవాణా శాఖ సిబ్బంది, జిల్లాలోని అందరు వాహన డీలర్లు తదితరులు పాల్గొన్నారు.

# గణతంత్ర దినోత్సవం అవార్డు గ్రహీత అధికారులను ఘనంగా సన్మానించిన తెగదొడ్డి తిమ్మారెడ్డి



**గుత్తి జనవరి 27 (రిపబ్లిక్ న్యూస్)**
గణతంత్ర దినోత్సవం సందర్భంగా అనంతపురం జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో ఉత్తమ అవార్డులు పొందిన పలువురు గుత్తి మండల ప్రభుత్వ అధికారులకు అయినట్టి గుత్తి రక్షణ శాఖ ఎస్సై సురేష్ బాబు, విద్యుత్ శాఖ ఏఈ మధుసూదన్, రెవెన్యూ శాఖ సీనియర్ అసిస్టెంట్ ఆనంద్ బాబు ఆచారి, విఆర్వో సురేంద్ర బాబు లకు,బిజెపి రాయలసీమ జోన్ కిసాన్ మోర్చా ఇన్చార్జి తెగదొడ్డి తిమ్మారెడ్డి అభినందించి గుత్తి విద్యుత్ శాఖ డివిజనల్ ఇంజనీర్ పద్మనాభం పిల్లే, గుత్తి తాహసిల్దారి పుణ్యవతి, సీఐ రామారావు ఉన్నత అధికారుల సమక్షంలో అందర్నీ విడివిడిగా వారి వారి శాఖల నందు రైతు కండవాలు తో ఘనంగా సన్మానం చేయడం జరిగిందిఈ కార్యక్రమంలో డి.బి. రంగారాజు, కే సూర్యనారాయణ రెడ్డి, మద్దా రామకృష్ణ యాదవ్, పోలీస్ శాఖ రెవెన్యూ శాఖ విద్యుత్ శాఖ అధికారులు పాల్గొని అవార్డు గ్రహీతలను అభినందించారు

# బెంగళూరులో బ్రెస్ట్ క్యాన్సర్ అవగాహన ర్యాలీలో పాల్గొన్న కుప్పం స్వతంత్ర ఎమ్మెల్యే అభ్యర్థి నీలా జగదీష్

**కుప్పం, రిపబ్లిక్ న్యూస్:**
చిత్తూరు జిల్లా కుప్పం స్వతంత్ర ఎమ్మెల్యే అభ్యర్థి నీలా జగదీష్ బెంగళూరులో నిర్వహించిన బ్రెస్ట్ క్యాన్సర్ అవగాహన ర్యాలీలో పాల్గొన్నారు. మహిళలలో బ్రెస్ట్ క్యాన్సర్ పై అవగాహన కల్పించేందుకు భారీ ర్యాలీని ఆయా వెలుగులో తీర్చిదిద్దారు. ఈ ర్యాలీలో భాగంగా మహిళలకు ఆరోగ్య చికిత్సలు, నిబ్బరణ పరీక్షల ప్రాముఖ్యతలపై వివరించారు.ఈ సందర్భంగా మాట్లాడిన నీలా జగదీష్ మహిళలందరూ ప్రతిరోజు కనీసం కొంత సమయం వాకింగ్, వ్యాయామాలు చేయాలని సూచించారు. ఇది క్యాన్సర్ నివారణకు ఎంతో ఉపయోగపడుతుందని, ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవాటు చేసుకోవాలని ఆమె కోరారు.



# కాంగ్రెస్ పార్టీలోకి భారీగా చేరికలు

## రాష్ట్ర మైనార్టీ అధ్యక్షుడు దాదాగాంధీ -గజమాలతో సత్కరించిన నాయకులు





**అనంతపురం కార్పొరేషన్, జనవరి 27,(రిపబ్లిక్ న్యూస్):** నగరంలో మౌలానా చిట్టి ఉల్ ఖాద్రి సాహెబ్ గారి ఆధ్వర్యంలో 50 కుటుంబాలు దాదాపు 200 మంది దాకా కాంగ్రెస్ పార్టీలోకి చేరారు. శ్రీ పద్మశ్రీ కల్లూరు సుబ్బారావు భవన్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నందు కాంగ్రెస్ పార్టీలోకి భారీగా చేరికలు జరిగాయి. రాష్ట్ర మైనార్టీ అధ్యక్షులు జనాబ్ నవాబ్ శాలి, దాదా గాంధీ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. మంగళవారం జిల్లా మైనార్టీ అధ్యక్షులు హనిగి శర్మాస్ వలి, రాష్ట్ర మైనార్టీ అధికార ప్రతినిధి రాయలసీమ ఇన్చార్జ్ నవాబ్ జాకీర్ హుస్సేన్ ఆధ్వర్యంలో పార్టీలోకి చేరినట్లు రాష్ట్ర మైనార్టీ అధ్యక్షుడు దాదాగాంధీ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ పట్ల ఆకర్షితులై కుల మతాలకతీతంగ, బడుగు బలహీన వర్గాలను బలోపేతం చేయడానికి పార్టీ జాతీయ నాయకులు రాహుల్ గాంధీ కంకణం కట్టుకున్నారన్నారు.ఆయన వెన్నంటూ ఉండి మేము సైతం ఆయన సైనికులుగా పనిచేయుటకు సంసిద్ధంగా ఉన్నామని డాక్టర్ నవాబ్ జాకీర్ హుస్సేన్ సూచించారు. పార్టీ పట్ల ఆకర్షితులై సిద్ధాంతాలు నచ్చి పార్టీలోకి రావడం జరిగిందని పార్టీలో చేరిన వ్యక్తులు ఈ సభాముఖంగా తెలియజేశారు. భవిష్యత్తులో కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం శక్తి వంచన లేకుండా అనంతపురం నగరం, జిల్లా వ్యాప్తంగా కాంగ్రెస్ సిద్ధాంతాలను వివరిస్తానని శ్రీ మౌలాన్ ఫెస్టివల్ కాదరి వివరించారు.ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు మాజీ పీసీసీ సెక్రెటరీ కాపు గాజుల వాసు, శింగనమల ఇంచార్జ్ సాకే శంకర్, కళ్యాణ్ దుర్గం ఇంచార్జ్ రాంభూపాల్ రెడ్డి, తాడిపత్రి ఇంచార్జ్ సూర్యనారాయణ రెడ్డి, ఓబీసీ జిల్లా అధ్యక్షులు రామ్చరణ్ యాదవ్, జిల్లా ఉపాధ్యక్షులు గుంతకల్ ఫిరోజ్ ఖాన్, ప్రజాసంఘాల నాయకులు భారత్ బహుజన పార్టీ ఆర్కే ఓబిలేష్, బహుజన ప్రజారాజ్యం పార్టీ అధినేత ఆది, ఐ ఎం ఎం ఆర్గనైజర్ భాష, మహిళా నాయకురాలు భారత్ భీమ్ సేన పార్టీ భాగ్యలక్ష్మి, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, పెద్ద ఎత్తున పాల్గొన్నారు. అనంతరం మౌలానా నవాజ్ చిస్తూ ఉల్ ఖాద్రి గారిని, నాయకులు జనాబ్ నవాబ్ శాలి దాదా గాంధీ ఇరువురిని గజమాలతో సత్కరించి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానం పలికారు.

# ఉద్యోగుల న్యాయ పోరాటానికి సంపూర్ణ మద్దతు

## ఐదు రోజుల పని దినాలు వెంటనే అమలు చేయాలి -సిఐటియు అనంతపురం జిల్లా కమిటీ డిమాండ్

**అనంతపురం ప్రతినిధి, జనవరి 27,(రిపబ్లిక్ న్యూస్):**
బ్యాంకు ఉద్యోగులు వారానికి 5 రోజుల పని విధానం అమలు చేయాలని చేపట్టిన సమ్మె పూర్తిగా న్యాయసమ్మతమైందని, ఈ పోరాటానికి సిఐటియు అనంతపురం జిల్లా కమిటీ సంపూర్ణ మద్దతు తెలుపుతున్నదని జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్. నాగేంద్ర కుమార్ తెలిపారు. దేశ వ్యాప్త సమ్మెలో భాగంగా అనంతపురంలో ఇండియన్ బ్యాంకు నుండి ఎన్టీఆర్ సర్కిల్ మీదగా టవర్ క్లాక్ వరకు ర్యాలీ, అనంతరం మానవహారం చేపట్టారు. ఇండియన్ బ్యాంకు దగ్గర సభ కార్యక్రమం నిర్వహించారు.

**బ్యాంకు ఉద్యోగులకు అమలు చేయకపోవడం వివక్ష**

ఈ సందర్భంగాఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ కార్మిక వ్యతిరేక వైఖరిని తీవ్రంగా ఖండించారు.ప్రభుత్వ రంగ బ్యాంకుల పనితీరు పూర్తిగా డిజిటల్, ఆన్లైన్ విధానాలకు మారినా,పని గంటలు పెరిగినా,పనిభారం పెరిగినా,సిబ్బంది తగ్గినా,కాంట్రాక్టీకరణ పెరిగినా ఉద్యోగుల పని, జీవన సమతుల్యత గురించి కేంద్ర ప్రభుత్వం పట్టించుకోకపోవడం అమానుషమని పేర్కొన్నారు.రిజర్వ్ బ్యాంక్, ఎల్ఐసీ, జిఐసి, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు 5 రోజుల పని విధానం ఉన్నప్పటికీ, బ్యాంకు ఉద్యోగులకు మాత్రం అమలు చేయకపోవడం స్పష్టమైన వివక్ష అని ఆరోపించారు. ఇది కేవలం పని రోజుల సమస్య కాదని, ఇది ఉద్యోగుల ఆరోగ్యం, కుటుంబ జీవితం, మానసిక స్థితి, మానవ



గౌరవానికి సంబంధించిన అంశమని తెలియజేశారు. అందులో భాగంగా ఇక ఒకవైపు బ్యాంకులను విలీనం చేస్తూ, ప్రైవేటీకరణ దిశగా నెట్టేస్తూ, మరోవైపు ఉద్యోగుల హక్కులను నిర్లక్ష్యం చేయడం మోడీ ప్రభుత్వ ద్వంద్వ వైఖరని మండిపడ్డారు. ప్రజల సొమ్ముతో నడిచే బ్యాంకులను కార్పొరేట్ ప్రయోజనాలకు తాకట్టు పెట్టే దిశగా ప్రభుత్వం అడుగులు వేస్తోందని హెచ్చరించారు. అదేవిధంగా కార్మిక హక్కులను బలహీనపరిచే నాలుగు లేబర్ కోడ్లు, ఉపాధి హామీ చట్టంలో మార్పులు, విద్యుత్ ప్రైవేటీకరణ బిల్లు, విత్తన బిల్లు వంటి కార్పొరేట్ అనుకూల విధానాలకు వ్యతిరేకంగా ఫిబ్రవరి 12న జరగనున్న దేశవ్యాప్త సమ్మెను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

**ప్రభుత్వానికి స్పష్టమైన హెచ్చరిక**

బ్యాంకు ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లను వెంటనే ఆమోదించి వారానికి 5 రోజుల పని విధానం అమలు చేయకపోతే, ఈ పోరాటం దేశవ్యాప్తంగా మరింత



విస్తృతమవుతుందని హెచ్చరించారు. అంతేకాక అన్ని రంగాల కార్మికులు ఐక్యంగా ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తారని, కార్మికుల సహనం బలహీనత కాదని, ప్రభుత్వ మొండి వైఖరి కొనసాగితే సామూహిక ప్రతిఘటన తప్పదని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో సిఐటి జిల్లా అధ్యక్షులు ఆర్ వి నాయుడు ఏటీఎం నాగరాజ్, ముత్తుజ, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# ఏపీ రైతు సంఘం 2026 రైతన్న డైరీ నీ వ్యవసాయ అధికారి ఏవో మధుమతి చేతుల మీద డైరీ ఆవిష్కరణ



**ఓర్వకల్లు ప్రతినిధి, జనవరి 27, (రిపబ్లిక్ న్యూస్)**
మంగళవారం రోజు ఓర్వకల్ మండల కేంద్రంలో ఏపీ రైతు సంఘం 2026 రైతన్న డైరీ ఆవిష్కరణ చేయడం జరిగింది .అనంతరం ఓర్వకల్లు మండల వ్యవసాయ అధికారి ఏవో మధుమతి చేతుల మీదుగా డైరీని మరియు రైతు లోకం మాస పత్రికను ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మధుమతి మేడం మాట్లాడుతూ రైతులకు ఉపయోగపడే ఎన్నో ఈ రైతన్న డైరీ మరియు రైతు లోకం మాస పత్రికలో రైతులకు ఉపయోగపడే వాటిని ప్రచురించబడినయని అన్నారు. రైతులకు ఉపయోగపడేటివి ఇలాంటివి మరెన్నో చేయాలని వారు అన్నారు. ఈ డైరీ ఆవిష్కరణ కార్యక్రమంలో రైతు సంఘం మండల కార్యదర్శి సుధాకర్ సిపిఐ మండల కార్యదర్శి రమేష్ నాయకులు వలి లంబాడి హక్కుల పోరాట సమితి జిల్లా నాయకులు గుండాలు నాయక్ ఏఐఎస్ఎఫ్ మాజీ నాయకులు మధు వెంకటేష్ ఎర్రన్న తదితరులు పాల్గొన్నారు

# అపరిచిత వ్యక్తుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

## సి.ఐ. రామాంజులు



**మంత్రాలయం, జనవరి 27, (రిపబ్లిక్ న్యూస్)**మంత్రాలయం పట్టణంలోని రాఘవేంద్రపురం కాలనీ ప్రజలతో స్థానిక సి.ఐ. రామాంజులు మంగళవారం ప్రత్యేక అవగాహన సమావేశాన్ని నిర్వహించారు. కాలనీలో శాంతిభద్రతల పరిరక్షణ మరియు దొంగతనాల నివారణే ధ్యేయంగా ఈ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ కాలనీలో ఎవరైనా అపరిచిత వ్యక్తులు లేదా అనుమానాస్పదంగా తిరుగుతున్న వారు కనిపిస్తే ఏమాత్రం ఆలస్యం చేయకుండా వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సి.ఐ. సూచించారు...ఇటీవలి కాలంలో పెరుగుతున్న సైబర్ నేరాలు మరియు దొంగతనాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఆయన కోరారు. ముఖ్యంగా వారం రోజుల క్రితం కాలనీలోని పలు ఇళ్లలో జరిగిన దొంగతనాల నేపథ్యంలో ప్రజలు మరింత జాగ్రత్తగా ఉండాలని హెచ్చరించారు... దొంగతనాల నివారణకు పోలీసులు నిరంతరం గస్తీ నిర్వహిస్తున్నారని, ప్రజలు కూడా తమ వంతు బాధ్యతగా అప్రమత్తంగా ఉండి పోలీసులకు సహకరించాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో కాలనీవాసులు పాల్గొని తమ సమస్యలను సి.ఐ. దృష్టికి తీసుకెళ్లారు. కాలనీ భద్రత కోసం సీసీ కెమెరాల ఏర్పాటుపై కూడా చర్చించడం జరిగింది.



# రోడ్డు ప్రమాదాలు నియంత్రించడమే లక్ష్యం

## జిల్లా ఎస్పీ పి.జగదీష్ ఐపీఎస్
### రోడ్డు ప్రమాదాలపై అవగాహన పోస్టర్లు ఆవిష్కరణ







"ఒక్క ప్రమాదం కూడా జరగకుండా, ప్రతి ప్రయాణం సురక్షితంగా ఉండాలి" అన్నదే రోడ్డు సేఫ్టీ మిషన్ ఆశయం.

**అనంతపురం క్రైమ్, జనవరి 27, (రిపబ్లిక్ న్యూస్):** రోడ్డు భద్రతా మాసోత్సవాలలో భాగంగా జిల్లాలో ఈనెల 31 వరకు నిర్వహించేలా కార్యాచరణ ప్రణాళిక చేపట్టారు.అందులో భాగంగా రోడ్డు సేఫ్టీ మిషన్ లో భాగంగా వివిధ రూపాలలో పెద్ద ఎత్తున అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నారు. ప్రమాద రహిత అనంతపురం కోసం ప్రజల్లో అవగాహన తీసుకురావడమే లక్ష్యంగా కృషి చేయనున్నారు. అందులో భాగంగా పోలీసులు, సంబంధిత ప్రభుత్వ విభాగాలు, ఎన్జీవోలు, ఎన్ సి సి, స్కూల్స్ , కాలేజీలు, అంబులెన్స్ యజమానులు, పెట్రోల్ బంకుల నిర్వాహకులు... షాపింగ్ మాల్స్, డ్రైవింగ్ స్కూల్స్ , వెహికల్ షో రూంలు, లోకల్ బాడీస్ , ట్రామా విభాగం, మీడియా, యూత్ వలంటీర్లు, బ్యిజినెస్ ఎస్టాబ్లిష్మెంట్స్ ,ఏపీఎస్ ఆర్టీసీ, తదితర విభాగాల అధికారులకు రోడ్డు సేఫ్టీ మిషన్ లో భాగంగా ఎవరెవరు ఏమి చేయాలో జిల్లా ఎస్పీ అవగాహన చేశారు.

**రోడ్డు ప్రమాదాలకు అడ్డుకట్ట వేయాలి**

ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ 37 వ రోడ్డు భద్రతా మాసోత్సవాలలో భాగంగా ఈ రోడ్డు సేఫ్టీ మిషన్ కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగిందన్నారు. మంగళవారం నుండీ 5 రోజుల పాటు జిల్లాలో రోడ్డు సేఫ్టీపై అవగాహన కార్యక్రమాలు చేపట్టనున్నట్లు తెలియజేశారు. జిల్లా పరిధిలోని అన్ని రహదారులపై 34 బ్లాక్ స్పాట్స్, 27 యాక్సిడెంట్ ప్రోన్ ఏరియాలు ఉన్నట్లు సూచించారు. గత మూడేళ్లలో ప్రమాదాలు చూస్తే 2025లో బాగా తగ్గినప్పటికి చాలా మంది చనిపోయారన్నారు. కొందరు క్షతగాత్రులుగా మిగిలారని, హెల్మెట్, సీట్ బెల్టు వేసుకోకపోవడం, ఓవర్ స్పీడ్ , డ్రంకన్ డ్రైవ్ , రాంగ్ సైడ్ డ్రైవ్ , రాంగ్ పార్కింగ్ , మొబైల్ ఫోన్ డ్రైవింగ్, ప్రమాదాలకు కారణాలుగా గుర్తించడం జరిగిందన్నారు. ఎక్కువ ప్రమాదాలు మధ్యహ్నం 3 గంటల నుండీ అర్ధరాత్రి 12 వరకు జరుగుతున్నాయని, ప్రధానంగా సాయంత్రం 6 గంటల నుండీ రాత్రి 9 గంటలలోపు ఎక్కువుగా జరుగుతున్నాయన్నారు. ఈనేపథ్యంలో మనమందరం మేల్కోవాల్సి ఉందని, రోడ్డు ప్రమాదాలకు అడ్డుకట్ట వేయాలి అందరం చేయి చేయి కలుపుదాం. ప్రజల ప్రాణాలు కాపాడుదాం. ఎవ్వరూ ప్రమాదాలకు గురై రోడ్డున పడకుండా కృషి చేద్దామని తెలిపారు.

**రోడ్డు సేఫ్టీ మిషన్ ఉద్దేశ్యం**

రోడ్డు ప్రమాదాలను తగ్గించడం, ప్రజల్లో రోడ్డు భద్రతపై అవగాహన పెంచడం దీని ప్రధాన లక్ష్యం.సంక్షిప్తంగా చెప్పాలంటే రోడ్డు ప్రమాదాల్లో మరణాలు, గాయాలు తగ్గించడం ట్రాఫిక్ నిబంధనలను కచ్చితంగా పాటించేలా ప్రజలను ప్రోత్సహించడం.సురక్షిత ప్రయాణ సంస్కృతిని పెంపొందించడం

**రోడ్డు సేఫ్టీ మిషన్ విధి విధానాలు ముఖ్యమైన పనులు**

ప్రజలలో అవగాహన కార్యక్రమాలు.రోడ్డు సేఫ్టీపై శిక్షణలు, వర్క్‌షాపులు...స్కూల్స్, కాలేజీల్లో అవగాహన తరగతులు, పోస్టర్లు, వీడియోలు, ర్యాలీల ద్వారా ప్రచారం, డ్రైవర్లకు కంటి పరీక్షలు నిర్వహణ ఇలా పలు కార్యక్రమాలు చేపట్టేలా ప్రణాళికాబద్ధమైన కార్యాచరణ సిద్ధం చేశారు.

**ట్రాఫిక్ నిబంధనల అమలు**

హెల్మెట్, సీట్ బెల్ట్ వాడకం పై చర్యలు,
మద్యం సేవించి వాహనం నడపడం పై నియంత్రణ, ఓవర్లోడింగ్ పై చర్యలు.రోడ్డు మౌలిక సదుపాయాల మెరుగు ప్రమాదకర మలుపులు, బ్లాక్ స్పాట్స్ వద్ద వాహనదారులను అప్రమత్తం చేయడం. సైన్ బోర్డులు, జీబ్రా క్రాసింగ్స్, స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు...ప్రమాదాలపై డేటా సేకరణ & విశ్లేషణ...ఏ ప్రాంతాల్లో ఎక్కువ ప్రమాదాలు జరుగుతున్నాయో గుర్తించడం,వాటికి తగిన పరిష్కారాలు సూచించడంప్రమాదానంతర సహాయంఅంబులెన్స్ సేవలు వేగంగా అందేలా చూడటం గాయపడిన వారికి తక్షణ వైద్య సహాయం అందించడం ముఖ్య ఉద్దేశం.

రోడ్డు ప్రమాదాలపై అవగాహన చేస్తూ తయారు చేసిన పోస్టర్లు ఆవిష్కరణ, రోడ్డు ప్రమాదాల వల్ల జరిగే దుష్పరిణామాలు, జాగ్రత్తలపై రూపొందించిన "ఓ అక్కజాగ్రత్త, ఓ అన్న జాగ్రత్త" పాట జిల్లా ఎస్పీ లాంఛనంగా రిలీజ్ చేశారు. ఈకార్యక్రమంలో ట్రైనీ ఐ.పి.ఎస్ అధికారి అశ్విని మణిదీప్ , అనంతపురం అర్బన్ డీఎస్పీ వి.శ్రీనివాసరావు, పంచాయతీరాజ్ ఎస్ ఈ , ఆర్టీఓ సురేష్ నాయుడు, డిస్కవర్ అనంతపురం అనిల్ , ఆర్డీటి రాజశేఖర్ రెడ్డి, సి.ఐ లు విజయ భాస్కర్ గౌడ్ , వెంకటేష్ నాయక్ , షేక్ జాకీర్ , వెంకటేశ్వర్లు, శ్రీకాంత్ , రాజేంద్రనాథ్ యాదవ్, జగదీష్, స్కూళ్లు కళాశాలల యజమానులు, డ్రైవింగ్ స్కూల్స్ నిర్వాహకులు, పెట్రోల్ పంప్ ఓనర్లు, వెహికల్ షోరూంల నిర్వాహకులు, నగరపాలక సంస్థ అధికారులు, ఏపీఎస్ ఆర్టీసి అధికారులు, షాపింగ్ మాల్స్ , యూత్ వలంటీర్లు, తదితరులు పాల్గొన్నారు.

## కార్పోరేట్ శక్తులకు ఊడిగం చేస్తున్న పాలక ప్రభుత్వాలు

### :- సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి టి.రమేష్ కుమార్




**పాములపాడు జనవరి 27 రిపబ్లిక్ న్యూస్:-** పాములపాడు మండల కేంద్రంలో ఉన్న నెమలి వెంకట్ రెడ్డి భవన్ సిపిఎం కార్యాలయంలో సిపిఎం మండల కమిటీ సమావేశం టి.వెంకటేశ్వరరావు అధ్యక్షతన మంగళవారం నిర్వహించడం జరిగింది ముఖ్యఅతిథిగా సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి- టి.రమేష్ కుమార్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం కార్పొరేట్ శక్తులను ప్రోత్సహిస్తూ పేద మధ్యతరగతి ప్రజానీకానికి తీరని అన్యాయం చేస్తుందని బిజెపి సిద్ధాంతాలను ప్రోత్సాహంచేస్తూ రాజ్యాంగ సవరణ చేయాలంటూ ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటుపరం చేయాలని విద్యుత్ కూడా ప్రైవేట్ రంగానికి అప్పజెప్పేందుకు కుట్రలు పన్నుతున్నారన్నారు. కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం రాష్ట్రాలపై పన్నుల బరాలు మోపుతూ పెత్తనం చెలాయిస్తుందని ఆరోపించారు. మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం పేరు మార్చి, వికసిత్ భారత్ జిరాంజీ పార్లమెంట్లో చట్టం చేసి కేంద్ర ప్రభుత్వం నిధుల వాటాను 90 శాతం ఉన్న వాటను 60% కుదించి రాష్ట్రాల వాటా 10 శాతం ఉంటే, 40 శాతానికి పెంచి నిర్వీర్యం చేశారన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న పేద రైతులకు ఇతర వృత్తిదారులకు వ్యవసాయ కూలీలకు ఈ చట్టం వరం లాంటిదని ఎంతగానో ప్రయోజనకరంగా ఉంటుందని అలాంటి చట్టాన్ని పేరు మార్పు చేసి ఏం సాధిస్తారని ఆయన ప్రశ్నించారు. మహిళలకు సమాన పని సమాన వేతనం ఇవ్వడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. కార్పొరేట్ శక్తుల ఒత్తిడికి తలొగ్గి కొత్త చట్టాలు అమలు పేరుతో విత్తన చట్టాన్ని విదేశీ కంపెనీల చేతులలో పెడుతూ ఈ దేశ రైతాంగానికి తీవ్రమైన అన్యాయం చేస్తుందన్నారు. లేబర్ కోడ్ పేరుతో 29 రకాల కార్మిక హక్కుల చట్టాలను నాశనం చేస్తు కార్మిక వర్గానికి తీవ్ర అన్యాయం చేస్తుందన్నారు. దేశంలో పరిస్థితులను చూస్తుంటే ప్రశ్నించే వారిని అణచివేసే చర్యలకు పాల్పడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. వైద్య కళాశాలలను కార్పొరేట్ శక్తులకు ధారాధత్వం చేయడం లాంటి చర్యలకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఒడిగట్టడం దుర్మార్గమన్నారు. దేశంలో రెండే ఐడియాలజీలు ఉన్నాయని ఒకటి పెట్టుబడి విధానం కాగా మరొకటి సోషలిజం అని తెలిపారు. పెట్టుబడిదారీ వ్యవస్థను కార్మికులు పేదల పక్షాన ప్రశ్నించే సత్తా కమ్యూనిస్టు పార్టీకి మాత్రమే ఉందని స్పష్టం చేశారు. రానున్న రోజుల్లో ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా రైతుల్ని, కార్మికులను, కర్షకులను ఉపాది కూలీలను సమీకరించి పెద్ద ఎత్తున పోరాటాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు ఎం.నాగేశ్వరావు, సిపిఎం పార్టీ మండల కార్యదర్శి డి.స్వామన్న, ఏం.రాజు, ఎస్.బాలయ్య, బాల యేసు, బి.రమణమ్మ, అంజలి, శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

## కార్యకర్తల కుటుంబాలను పరామర్శించిన వైఎస్ఆర్సిపి నంద్యాల జిల్లా అధ్యక్షులు కాటసాని రామభూపాల్ రెడ్డి





**కల్లూరు ప్రతినిధి, జనవరి 27, (రిపబ్లిక్ న్యూస్)** మంగళవారం రోజు,కల్లూరు అర్బన్ 19వ వార్డు గణేష్ నగర్ చెందిన వైఎస్ఆర్సిపి కార్యకర్త ఎరుకల నాగరాజు కుమారుడు అఖిల్ శకుంతల కళ్యాణ మండపం దగ్గర ఉన్న ట్రాన్స్ఫార్మర్ వద్ద ఉన్న రేగి పండ్ల కోసం వెళ్లి కరెంటు షాక్ తగిలి తీవ్రంగా గాయాలయ్యాయి..ఈ విషయం తెలుసుకున్న వైఎస్ఆర్సిపి నంద్యాల జిల్లా అధ్యక్షులు కాటసాని రామభూపాల్ రెడ్డి వారి నివాసానికి వెళ్లి పరామర్శించడం జరిగింది.అనంతరం గడివేముల మండలం : మంచాలకట్ట గ్రామ వైఎస్ఆర్సిపి నాయకులు అనిల్ కుమార్ రెడ్డి నాయనమ్మ బ్రెయిన్ స్ట్రోక్ వచ్చి కర్నూల్ నగరంలోని విజయ హాస్పిటల్ నందు చికిత్స పొందుతున్న అచ్చమ్మ నీ పరామర్శించి, ఆమె ప్రస్తుత పరిస్థితిని డాక్టర్లను అడిగి తెలుసుకున్న వైఎస్ఆర్సిపి నంద్యాల జిల్లా అధ్యక్షులు, పాణ్యం మాజీ ఎమ్మెల్యే కాటసాని రామభూపాల్ రెడ్డి

## కె.వి.ఆర్.ఆర్ పురంలో 50 లక్షల వ్యయం తో సిమెంట్ రోడ్డునిర్మాణంకు భూమి పూజ.









**ఓబులవారిపల్లి జనవరి 27 రిపబ్లిక్ న్యూస్.** చిట్వేల్ మండలం కె.వి.ఆర్.ఆర్ పురం గ్రామంలో మౌలిక వసతుల అభివృద్ధిలో భాగంగా 50 లక్షల రూపాయల వ్యయం తో సిమెంట్ రోడ్డు నిర్మాణానికి భూమి పూజ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.లిరైల్వే కోడూరు నియోజకవర్గం టీడీపీ పార్టీ ఇంచార్జ్ మరియు కుడా చైర్మన్ ముక్కా రూపానందరెడ్డి ,ప్రభుత్వ విప్ మరియు రైల్వే కోడూరు శాసనసభ్యులు అరవ శ్రీధర్, రైల్వేకోడూరు తెలుగుదేశం పార్టీ యువ నాయకుడు ముక్కా సాయి వికాస్ రెడ్డి ఆధ్వర్యంలో భూమి పూజ నిర్వహించడం జరిగినది,ఈ సందర్భంగా ముక్కా రూపానంద రెడ్డి మాట్లాడుతూ గ్రామీణ భివృద్ధే లక్ష్యంగా ఎన్ డి ఏ కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతోందని, రహదారుల అభివృద్ధితో గ్రామాల రూపురేఖలు మారతాయని పేర్కొన్నారు అలాగే రైల్వే కోడూరు మండలం చియ్యవరం గ్రామంలో 40 లక్షల రూపాయలు వ్యయంతో సిమెంట్ రోడ్డు నిర్మాణం భూమి పూజ కార్యక్రమం నిర్వహించడం జరిగినదని ఈ సందర్భంగా గ్రామస్తులు కాలనీ కావాలని రూపానందన రెడ్డి దృష్టికి తీసుకెళ్లగా ఆయన స్పందించి మంత్రి దృష్టికి ఈ విషయాన్ని తీసుకెళ్లి మంజూరు చేయించి గ్రామ అభివృద్ధికి తోడ్పాటు అందించాలని ఆయనను కొరతానని వారికి హామీ ఇచ్చారు,ఎమ్మెల్యేఅరవ శ్రీధర్ మాట్లాడుతూ రైల్వే కోడూరుపట్టణంలో 65 లక్షల రూపాయలు ఏమిటో సిమెంట్ రోడ్డు నిర్మాణంకు శ్రీకరం చుట్టడం జరిగిందన్నారు తద్వారా సౌకర్యం మెరుగవుతుందని ప్రజల అవసరాలకు తీరటంలో ముందడుగు పడిందన్నారు మంచి రహదారులు ఉంటేనే గ్రామం ముందుకు వెళ్తుంది. కూటమి ప్రభుత్వం చేపడుతున్న ఈ సిమెంట్ రోడ్డు నిర్మాణం ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపడేలా చేస్తుందన్నారు. కోడూరు మండలం పంచాయతీలో 60 లక్షల వ్యయంతో సిమెంట్ రోడ్డు నిర్మాణానికి రైల్వే కోడూరు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి రూపానంద రెడ్డి తనయుడు తెలుగుదేశం పార్టీ యువ నేత మొక్క సాయి వికాస్ రెడ్డి శ్రీకారం చుట్టాలు సైనికస్ రెడ్డి మాట్లాడుతూ గ్రామాలలో మౌలిక సదుపాయాలు పూర్తయితే గ్రామీణ ప్రాంత ప్రజలకు అన్ని విధాల సౌకర్యం అందంగా ఉంటుందని అన్నారుఈ కార్యక్రమంలో అధికారులు, స్థానిక నాయకులు, పార్టీ కార్యకర్తలు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## అండగా ఉంటాం -ఎమ్మెల్యే వై బాలనాగిరెడ్డి



**మంత్రాలయం, జనవరి, 27,(రిపబ్లిక్ న్యూస్)**మంత్రాలయం మండలం మాధవరం గ్రామానికి చెందిన వైఎస్సార్సీపీ సీనియర్ నాయకులు ముష్టురు తిమ్మప్ప గత కొద్ది రోజుల క్రితం గుండెకు సంబంధించి శస్త్రచికిత్స చేసుకోని విశ్రాంతి పొందుతున్న విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే శ్రీ వై బాలనాగిరెడ్డి మంగళవారం మండల అధ్యక్షులు జి బీమారెడ్డి తో కలిసి పరామార్శించారు.ఈ సందర్భంగా ఆరోగ్యం గూర్చి తీసుకుంటున్న జాగ్రతలను ఎమ్మెల్యే శ్రీ వై బాలనాగిరెడ్డి తిమ్మప్పను అడిగి తెలుసుకున్నారు.

## ఆమిణిగుంటలో పశువైద్య శిబిరం



**చౌడేపల్లి ప్రతినిధి**
**జనవరి 27 రిపబ్లిక్ న్యూస్**

మండలంలోని పంచాయతీ కేంద్రం ఆమిని గుంటలో మంగళవారం పశువైద్య శిబిరాన్ని నిర్వహించారు. పశువైద్య శిబిరానికి రైతుల నుంచి విశేష స్పందన లభించింది చుట్టుపక్కల గ్రామాల నుంచి తరలివచ్చిన 130 పశువులకు భూటాక్ స్ప్రే చేసినట్లు పశువైద్యాధికారి పవన్ కుమార్ తెలిపారు.అదే విధంగా 75 గోడలకు నటన నిర్మూలన ముందు తాపించామన్నారు గర్భకోశ వ్యాధులు చూడి నిర్ధారణ పరీక్షలు చేసి ఉచితంగా మందులు పంపిణీ చేసినట్లు ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో పశువైద్య సిబ్బంది గోవర్ధన్ ,మహమ్మద్ అలీ, రెడ్డి ప్రసాద్, హరీష్ ,పాడి రైతులు పాల్గొన్నారు.

## మఠంలోఘనంగా మధ్వానవమి వేడుకలు






**మంత్రాలయం, జనవరి, 27,(రిపబ్లిక్ న్యూస్):** ప్రసిద్ధి పుణ్యక్షేత్రమైన దేశంలో రెండో తిరుపతిగా పేరుగాంచిన మంత్రాలయం శ్రీ మఠంలో మధ్వ నవమి వేడుకలు అత్యంత ఘనంగా వేడుకగా జరిగాయి. పీఠాధిపతి శ్రీ సుబుధేంద్ర తీర్థులు మాట్లాడుతూ.. మధ్వాచార్యుల మహిమలను కొనియాడారు. ఉడుపిలో పుష్పాభిషేకం జరుగుతుండగా మధ్వాచార్యులు అదృశ్యమైన వైనాన్ని భక్తులకు వివరించారు. అనంతరం మధ్వాచార్యుల చిత్రపటాన్ని బంగారు రథంపై ఉంచి మఠం ప్రాకారంలో ఘనంగా ఊరేగించారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో మఠం సిబ్బంది అర్చకులు పాల్గొన్నారు

## వైష్ణవి మాతా ఆలయంలో నవరాత్రి శోభ

**చౌడేపల్లి ప్రతినిధి జనవరి 27 రిపబ్లిక్ న్యూస్**



పుదీపట్ల గ్రామంలో వెలసిన స్వయంభు శ్రీ వైష్ణవి దేవి ఆలయంలో శ్యామల నవరాత్రుల్లో తొమ్మిదవ రోజున ఉదయమే ఆలయ అర్చకురాలు శ్రావణి అమ్మవారికి అభయాంజనేయ స్వామికి నాగభైరవ స్వామికి పంచామృత అభిషేకం చేసి అనంతరం భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. చౌడేపల్లి, పుంగనూరు, మదనపల్లి చుట్టుపక్కల గ్రామ ప్రజలు అమ్మవారిని దర్శనం చేసుకున్నారు. ఈరోజు ఉభయదారులుగా తెల్ల నీళ్ల పల్లి గ్రామానికి చెందిన ఓబుల్ రెడ్డి మాలతి, అమర కృష్ణాపురానికి చెందిన నారాయణ వ్యవహరించారు. ఆలయ ధర్మకర్త వినోద్ కుమార్ భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు.

## నారా లోకేష్ యువగళం రాష్ట్ర రాజకీయాల్లో మైలురాయి

### టిడిపి ఇంచార్జి రాఘవేంద్ర రెడ్డి

**మంత్రాలయం, జనవరి, 27,(రిపబ్లిక్ న్యూస్)**



మంత్రాలయం టీడీపీ ఇన్చార్జి శ్రీ ఎన్. రాఘవేంద్ర రెడ్డి మాట్లాడుతూ, నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్ర ప్రజాగళంగా మారి రాష్ట్ర రాజకీయాల్లో కీలక ఉద్యమంగా నిలిచిందని తెలిపారు. యువత, రైతులు, మహిళలు, నిరుద్యోగుల సమస్యలకు లోకేష్ గళంగా నిలిచారని పేర్కొన్నారు. చంద్రబాబు నాయుడు దూరదృష్టి, మార్గదర్శకత్వంలో కూటమి ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమ లక్ష్యాలతో ముందుకెళ్తొందని ఆయన అన్నారు. యువగళం మూడు సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఈ వ్యాఖ్యలు చేశారు.

# విజిబుల్ పోలీసింగ్‌తో ప్రజల భద్రతకు భరోసా

### నేర నియంత్రణ, రహదారి భద్రత, సైబర్ నేరాలపై అవగాహనకు విస్తృత చర్యలు ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపీఎస్




**కర్నూలు క్రైమ్ ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ జనవరి 27)**
జిల్లాలో ప్రజల భద్రత, శాంతిభద్రతల పరిరక్షణ లక్ష్యంగా విజిబుల్ పోలీసింగ్ కార్యక్రమాన్ని మరింత బలోపేతం చేయాలని కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపీఎస్ జిల్లా పోలీసులకు ఆదేశించారు. ఎస్పీ ఆదేశాల మేరకు జిల్లావ్యాప్తంగా పోలీసులు ఈ కార్యక్రమాన్ని విస్తృతంగా అమలు చేస్తున్నారు. ఈ కార్యక్రమం ద్వారా పోలీసులు ప్రజలకు మరింత చేరువవుతూ నేరాలను నియంత్రించడం, రహదారి భద్రతపై అవగాహన కల్పించడం, సైబర్ నేరాల నివారణకు చర్యలు చేపడుతున్నారని పోలీసు అధికారులు తెలిపారు.

**వాహనాల తనిఖీలు:**
అనుమానాస్పద వాహనాలను క్షుణ్ణంగా తనిఖీ చేస్తూ, నిషేధిత వస్తువులు, గంజాయి వంటి మత్తు పదార్థాల అక్రమ రవాణాను అరికట్టేందుకు గట్టి చర్యలు తీసుకుంటున్నారు.



**సైబర్ నేరాలపై అవగాహన:**
ప్రజలు సైబర్ నేరాల బారిన పడకుండా ఉండేందుకు అవసరమైన జాగ్రత్తలపై అవగాహన కల్పిస్తున్నారు. తెలియని లింకులను క్లిక్ చేయవద్దని, వ్యక్తిగత సమాచారాన్ని అపరిచితులతో పంచుకోవద్దని సూచిస్తున్నారు.

**రహదారి భద్రత చర్యలు:**
రహదారి ప్రమాదాలను నివారించేందుకు ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, కార్ డ్రైవర్లు సీటు బెల్టు పెట్టుకోవాలని పోలీసులు స్పష్టం చేస్తున్నారు.

**నిబంధనల ఉల్లంఘనలపై కఠిన చర్యలు:**
మైనర్ డ్రైవింగ్, సెల్‌ఫోన్ డ్రైవింగ్, డ్రంకెన్ డ్రైవింగ్ వంటి ప్రమాదకర చర్యలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. అలాగే ఆటోలలో పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించుకుంటే కూడా చర్యలు తీసుకుంటామని తెలిపారు.
ప్రజలు భద్రతకు సంబంధించిన ఏవైనా సమస్యలు ఎదుర్కొంటే వెంటనే స్థానిక పోలీసులను లేదా డయల్ 112 / డయల్ 100 కు సమాచారం ఇవ్వాలని జిల్లా పోలీసులు సూచించారు.

# రిజిస్ట్రేషన్ సేవలు పారదర్శకంగా, వేగవంతంగా ఉండాలి

### నిబంధనల పాటన తప్పనిసరి సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి





**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ జనవరి 27)**
రిజిస్ట్రేషన్ ప్రక్రియలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పారదర్శకంగా, వేగవంతంగా సేవలు అందించాలని, అదే సమయంలో నిబంధనలను ఖచ్చితంగా పాటించాలని జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి రిజిస్ట్రేషన్ అధికారులను ఆదేశించారు.
మంగళవారం స్థానిక అబ్బాస్‌నగర్‌లోని కర్నూలు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాన్ని కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సెల్ డీడ్‌ల స్వీకరణ, డాక్యుమెంట్ల నమోదు విధానం, రిజిస్ట్రేషన్ ప్రక్రియ, ఫైళ్ల భద్రత, కంప్యూటరైజ్డ్ ఎంట్రీలు, ప్రజలకు అందుతున్న సేవల తీరును స్వయంగా పరిశీలించారు.
డబుల్ రిజిస్ట్రేషన్ వంటి పొరపాట్లు జరగకుండా ఈసీ వెరిఫికేషన్‌తో పాటు ప్రతి డాక్యుమెంట్‌ను ఒకటి, రెండు సార్లు జాగ్రత్తగా పరిశీలించి నమోదు చేయాలని అధికారులను ఆదేశించారు. డాక్యుమెంట్లలో వివరాలు ఖచ్చితంగా నమోదు అయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు. రిజిస్ట్రేషన్ కోసం వచ్చే ప్రజలకు అనవసర జాప్యం లేకుండా నిర్ణీత సమయంలో సేవలు అందించాలని, స్లాట్ బుకింగ్‌లో సర్వర్ సమస్యలు తలెత్తకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు.
అనంతరం కార్యాలయంలో ఉన్న ప్రజలతో కలెక్టర్ మాట్లాడి, స్లాట్ బుకింగ్ ప్రక్రియ, రిజిస్ట్రేషన్ సమయంలో ఎదురవుతున్న సమస్యలపై ఆరా తీశారు. స్లాట్ బుకింగ్ చేసిన వెంటనే నిర్ణీత సమయానికి పిలుస్తున్నారని, రిజిస్ట్రేషన్ పూర్తయ్యాక డాక్యుమెంట్లు కూడా తక్షణమే అందుతున్నాయని ప్రజలు కలెక్టర్‌కు తెలిపారు.
ఈ తనిఖీలో కర్నూలు ఇన్‌చార్జి జిల్లా రిజిస్ట్రార్ భార్గవ్, ఇన్‌చార్జి సబ్ రిజిస్ట్రార్ వరప్రసాద్, రిజిస్ట్రేషన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నిజాయితీకి బహుమానం బదిలీ

### డైనమిక్ సీఐ శ్రీరామ్



**రిపబ్లిక్ బ్యూరో ప్రొద్దుటూరు, జనవరి 27**
ప్రొద్దుటూరు పట్టణంలో వన్ టౌన్ సర్కిల్ పరిధిలోని బ్రాందీ షాపుల యజమానులను సీఐ శ్రీరామ్ పిలిపించి ఇంతవరకు మీరు ఎట్లమ్మినారో నాకు తెలియదు కానీ, ఇక్కడ నేను పని చేసినంత కాలం మీ నుంచి మామూళ్లు తీసుకోను, వన్ టౌన్ కాంపౌండ్ వాల్ ను కూడా తొక్కొద్దు, ఉదయం 10 గంటలకు వైన్ షాప్ ను తెరుచుకోవాలని రాత్రి 10 గంటల తర్వాత మూసివేయాలని హెచ్చరించడం జరిగింది. బ్రాందీ షాపులలో తాగకూడదు, బహిరంగ ప్రదేశాలలో తాగుకూడదని ఆదేశాలు జారీ చేశారు. కూటమి ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా వైన్ షాప్ లను ముందుగా తెరిచినా... లేటుగా మూసినా నేను పోలీసోన్ననే విషయాన్ని మీరు గుర్తు పెట్టుకోండి అని హెచ్చరించాడు. ఈ హెచ్చరికను పాటించిన వైన్ షాప్ లు యథాతథంగా నిర్వహిస్తున్నారు. ఈ హెచ్చరికను పాటించని వరదరాజు రెడ్డి మనసులు కొంతమంది ఉదయం తెరిచినారు. రాత్రి 11 గంటలకు మూసేశారు. రాత్రి పదిన్నర గంటలకు వచ్చి పోలీస్ లాఠీ ఏ విధంగా పనిచేయాలనో ఆ విధంగా పని చేశారు. పోలీస్ లాఠీ ఝులిపిస్తే రాత్రి పదిన్నర గంటలకు
వరదరాజు రెడ్డి కొడుకు కొండారెడ్డి కి ఫోన్ చేసి మమ్మల్ని పట్టుకుపోయారు. మమ్మల్ని కొడుతున్నారు అని చెప్పడం జరిగింది. మా బ్రాందీ షాపులు తెరుచుకుంటే ఎట్లా.. సీఐ శ్రీరామ్ కు కొండారెడ్డి అన్న మీరు ఫోన్ చేసి మాట్లాడండి అని చెప్పడం జరిగింది. కొండారెడ్డి సిఐ చెబితే వినడు, ఫోన్ చేసినా కూడా వృధానే అని తెలిపారు. మనం పిలిపించుకున్న తర్వాత మన మాట వినకపోతే ఎట్లా అని మాజీ కౌన్సిలర్ చెప్పడం జరిగింది. దీంతో కొండారెడ్డి సీఐ శ్రీరామ్ ని మనం ఇక్కడికి పిలిపించుకోలేదు వాళ్ళే వచ్చారు మూడు నెలలు ఆగండి ఎలక్షన్ల ముందర ట్రాన్స్ఫర్ చేసి పంపిద్దాం అని నారా లోకేష్ కు చెప్పుకున్నాం అని తెలియజేయడం జరిగింది.

**నిజాయితీగా మంచి పని చేస్తే బదిలీలు వస్తాయ్**
డబ్బు తీసుకోకుండా నిజాయితీ గల పోలీస్ ఆఫీసర్ నిర్భయంగా ఈ కూటమి నాయకులకు వెరవకుండా ప్రజల కోసం పని చేసినప్పుడు అభినందించాల్సిందే. లంచం అనే ప్రసక్తే లేకుండా... నీతి నిజాయితీగా ప్రజల కోసం మంచి పని చేస్తే పోలీస్ అధికారులకు ప్రభుత్వం వైపు నుంచి బదిలీలు వస్తాయ్. ప్రతిపక్ష నాయకుల, ప్రజల నుంచి అవార్డులు, రివార్డులు ప్రశంసలే.

**శ్రీరామ్ సీఐ ఇప్పటివరకు అనేకమార్లు బదిలీలు**
యంగ్ అండ్ డైనమిక్ పోలీస్ సర్కిల్ ఇన్స్పెక్టర్ సీఐ శ్రీరామ్ ఎక్కడ పని చేసిన తనకంటూ ఒక మార్క్ ఉంటుంది. నీతి నిజాయితీ నిబద్ధతతో కూడిన ఆయన పనితీరు కొంతమంది ఖద్దరు నాయకులు జీర్ణించుకోలేక
కక్షగట్టి ఆయనను బదిలీ చేయించారు. పొద్దుటూరు -1 శ్రీరామ్ సీఐ ని ఇప్పటివరకు అనేకమార్లు బదిలీలు చేశారు.
అందులో భాగంగా పార్టీలకు అతీతంగా పోలీసు శాఖలో తన కర్తవ్యాన్ని తూచా తప్పకుండా పాటిస్తారు. ఎక్కడ అన్యాయం జరిగినా, దాడులు జరిగినా ఏ పార్టీ వారిని ఉపేక్షించరు. ఆయన విధి నిర్వహణలో క్రమశిక్షణకు మారుపేరు. అలాంటి వ్యక్తిని ప్రొద్దుటూరు పొలిటికల్ ఖద్దరు నాయకులు తమ ఆటలు సాగవని కక్షగట్టి మరి
బదిలీ చేయించారు. ఆయన ఎక్కడ పని చేసినా కూడా
తన మార్క్ ఝుళిపిస్తుంటారు. ఇది ఓర్వలేక తమ కార్యకలాపాలకు అడ్డుపడతారనే అధికార పార్టీ నాయకులు విషం చిమ్మారు. నీతి నిజాయితీ నిబద్ధతకు మారుపేరు అయిన సిఐ శ్రీరామ్ ఎక్కడ పనిచేసిన

# త్వరలో విద్యుత్ ఏఈ పోస్టుల భర్తీ

### గత ప్రభుత్వ నిర్వాకంతో ప్రజలపై రూ.30వేల కోట్ల భారం: గొట్టిపాటి



**బుచ్చిరెడ్డిపాళెం/ఇందుకూరుపేట, జనవరి 27, (రిపబ్లిక్ న్యూస్):**



గత వైసీపీ ప్రభుత్వం విద్యుత్ వ్యవస్థను సర్వనాశనం చేసి, సొంత అవసరాలకు వాడుకుని, ప్రజలపై రూ.30వేల కోట్ల ఆర్థిక భారం మోపిందని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ ఆరోపించారు. మంగళవారం శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లా బుచ్చిరెడ్డిపాళెం మండలం పంచేడు, ఇందుకూరుపేట మండలం కుడితిపాళెంలలో విద్యుత్ సబ్‌స్టేషన్లను ఎంపీ వేమిరెడ్డి ప్రభాకరరెడ్డి, కోవూరు ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డిలతో కలిసి మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. వైసీపీ హయాంలో 9 సార్లు విద్యుత్ చార్జీలు పెంచి, ప్రజలపై భారం మోపి వదిలేస్తే కూటమి ప్రభుత్వం రూపాయి కూడా పెంచకుండా, మళ్లీ ఎన్నికల్లోపు విద్యుత్ చార్జీలను 1.19 రూపాయలు తగ్గించే లక్ష్యంతో ఉన్నట్లు చెప్పారు. విద్యుత్ శాఖలో భారీగా ఏఈ స్థాయి ఉద్యోగాలను త్వరలో భర్తీ చేస్తామని చెప్పారు. పంచేడు సబ్‌స్టేషన్‌కు రూ.40 లక్షల విలువచేసే భూమిని ఉచితంగా ఇచ్చిన దాత అమర్నాధరెడ్డిని మంత్రి రవికుమార్ సత్కరించారు.

ప్రజా రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం
RNI No.:2023/87888



# టికెట్లు కరారు చేసిన మంత్రి దామోదర రాజనర్సింహ.

-4వార్డ్ కాంగ్రెస్ పార్టీ తిరుమల కల్పన హరికృష్ణ గౌడ్.

-5వ వార్డు కౌన్సిలర్ కొత్తగోల్ల మాధవి శ్రీనివాస్.-6వ వార్డు అభ్యర్థి రాచకొండ జ్యోతి ప్రదీప్ గౌడ్.

-7వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థి తోట్ల రామకృష్ణ.-8వ వార్డ్ కాంగ్రెస్ అభ్యర్థి బండాల సంతోష్.






**అందోల్ జనవరి 27 ( రిపబ్లిక్ న్యూస్)**
అందోల్ జోగిపేట మున్సిపాలిటీ పరిధిలో కాంగ్రెస్ పార్టీ 4,5,6,7,8వ వార్డ్ కౌన్సిలర్ అభ్యర్థుల కాంగ్రెస్ పార్టీ టికెట్ ఖరారు చేశారు. మాకు ఆశీర్వదించి మాపై నమ్మకం ఉంచిన శ్రీ దామోదర్ రాజనర్సింహ ఆశీస్సులతో భారీ మెజార్టీతో మా వార్డ్ లను గెలిపించుకొని మీకు గిఫ్ట్ గా ఇస్తామని ఐదు వార్డుల కౌన్సిలర్ అభ్యర్థులు సంతోషం వ్యక్తపరిచారు.



# అందోల్ కాంగ్రెస్ పార్టీ లో కష్టపడ్డ కార్యకర్తలను గుర్తించని సీనియర్ నాయకులు.

### ఆందోల్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాము కంటే విషపూరితంగా ఉన్నారు.

### కాంగ్రెస్ పార్టీ నాయకుడు పెండ అరవింద్.



**అందోల్ జనవరి 27 ( రిపబ్లిక్ న్యూస్)**
ఆందోలు జోగిపేట మున్సిపాలిటీ పరిధిలో అందోల్ పట్టణం లో కాంగ్రెస్ పార్టీ నాయకులు మంత్రి దామోదర్ రాజనర్సింహ గెలుపు కోసం కష్టపడ్డ కార్యకర్తలకు గుర్తించని సీనియర్ నాయకులు.గెలిచాక ఒక లెక్క, గెలిచాక అవసరం లేదు అంటారు. ఇంత దిగజారిన కాంగ్రెస్ నాయకులు ఉంటారు అనీ ఇప్పుడు మొదలైంది.మేము పార్టీ కోసం కష్టపడ్డాం ప్రచారం ఇంటి ఇంటికీ ప్రచారం చేశాం ఇప్పుడు మేము గుర్తుకు రాము అని కాంగ్రెస్ పార్టీ నాయకుడు పెండ అరవింద్ అన్నారు.

# ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం నూతన కమిటీ నియామకం



**ఆందోల్ నియోజకవర్గం జనవరి 27ప్రతినిధి( రిపబ్లిక్ న్యూస్)**
అందరికీ జై భీమ్ ఈరోజు సంగారెడ్డి జిల్లా కొండాపూర్ మండలం గొల్లపల్లి గ్రామం నూతన ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం ను జిల్లా అధ్యక్షులు పంబల్ల దుర్గ ప్రసాద్ జిల్లా విజిలెన్స్ కమిటీ మెంబర్ మరియు కొండాపూర్ మండల అధ్యక్షులు జోగు మోహన్ రాజు ఆధ్వర్యంలో నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది గ్రామ అధ్యక్షులు ఉడుతల జగన్మోహన్ ఉపాధ్యక్షులు ఎర్రోళ్ల లక్ష్మణ్ ప్రధాన కార్యదర్శి ఎర్రోళ్ల నవీన్ కోశాధికారి నడిమింటి అరుణకుమార్ ఆర్గనైజ్ సెక్రెటరీ ఆర్కతల ప్రసాద్ సోషల్ మీడియా నడిమింటి రమేష్ సంఘ పెద్దలు నీరడి పౌలు, శివయ్య , రవి, నడిమింటి దావీదు, అశోక్, రాజు, మన్నే ఎల్లయ్య, సంజీవయ్య మరియు సంఘ సభ్యులు పాల్గొనడం జరిగింది

# ప్రతిపక్షాల విమర్శలను దీటుగా తిప్పికొట్టాలి

**మౌత్ టు మౌత్ ప్రచారం కొనసాగించాలి**

**గుజరాత్ తరహా వరుస గెలుపును సాధించాలి**

**వచ్చే ఎన్నికల్లో ప్రతి బూత్‌లో ఓట్లు పెరగాలే తప్ప తగ్గరాదు**

**పార్టీలో అంతా యువకులే ఎక్కువగా ఉండడం సంతోషం**

**జనసేన, బిజెపి నేతలను కలుపుకుంటూ పోవాలి**


**పార్లమెంటరీ కమిటీల భేటీలో నేతలకు చంద్రబాబు దిశానిర్దేశం**



అమరావతి, **జనవరి 27, (రిపబ్లిక్ న్యూస్):**
ప్రతిపక్షాల విమర్శలను దీటుగా తిప్పికొట్టడంలో కీలకపాత్ర పోషించాలని తెదేపా పార్లమెంట్ కమిటీలతో పార్టీ అధ్యక్షుడు చంద్రబాబు నాయుడు అన్నారు.. గుజరాత్‌లా వరుసగా ఎన్నికల్లో గెలవడం అలవాటు చేసుకోవాలన్నారు.2004, 2009లో తెదేపా గెలిచి ఉంటే అభివృద్ధిలో రాష్ట్రం మరోలా ఉండేదని అన్నారు. 43 ఏళ్ల తెలుగుదేశం పార్టీని 48 ఏళ్ల యువగళం లీడ్ చేస్తోందని.. పార్టీలో ఉన్న ఎక్కువ మంది నేతల సగటు వయసు ఇప్పుడు 48 ఏళ్లు అని సీఎం చంద్రబాబు అన్నారు. తెదేపా పార్లమెంట్ కమిటీలతో సమావేశం సందర్భంగా సీఎం మాట్లాడారు. వచ్చే ఎన్నికల్లో ప్రతీ బూత్‌లో ఓట్లు పెరగాలే కానీ తగ్గ కూడదన్నారు. అందుకు తగ్గట్లుగా క్షేత్రస్థాయిలో పనిచేయాలని అన్నారు. అభివృద్ధి కార్యక్రమాల గురించి పార్లమెంట్ అధ్యక్షులు ప్రజలకు వివరించారు. ఎమ్మెల్యేలను సమన్వయం చేసుకుంటూ పార్టీని బలంగా తీసుకెళ్లాలి. పవిత్రమైన శ్రీవారి ప్రసాదం లడ్డూలో కల్తీ నెయ్యి కలిపారు. కుప్పానికి హంద్రీనీవా నీరు తెస్తున్నామని డ్రామాలు ఆడారు. పూర్తి చేయకుండానే వెలిగొండను జాతికి అంకితం చేశారు. తప్పుడు ప్రచారాన్ని ఎక్కడికక్కడ తిప్పికొట్టడం చాలా ముఖ్యం అని పార్టీ నేతలకు సూచించారు. మీడియాలోనే కాదు..మౌత్ టు మౌత్ చెప్పాలి. అప్పుడే క్లారిటీ వస్తుందని నేతలకు దిశానిర్దేశర చేశారు. టీడీపీ కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన పార్లమెంట్ కమిటీల వర్క్‌షాప్‌లో ఉదయం నుంచి సాయంత్రం వరకు జరిగిన ఈ సమావేశంలో పార్టీని మరింత సమర్థవంతంగా ముందుకు తీసుకెళ్లే దిశగా పార్టీ కేడర్‌కు ముఖ్యమంత్రి, టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు దిశానిర్దేశర చేశారు. పార్టీ రోజురోజుకూ మరింత సమర్థవంతంగా పని చేసేలా బలోపేతం కావాలని పేర్కొన్నారు. అందుకే పార్టీలో యువతకు కీలక బాధ్యతలు అప్పగించామని చెప్పారు. 2024 సార్వత్రిక ఎన్నికల్లో 80 శాతం మంది కొత్త వారికి, విద్యావంతులకు ఎంపీ, ఎమ్మెల్యే టికెట్లు ఇచ్చామని గుర్తు చేశారు. దేశంలోనే యువ పార్లమెంట్ కలిగిన పార్టీగా టీడీపీ నిలిచిందని వ్యాఖ్యానించారు. సమర్థులకే పెద్దపీట వేసినట్టు వెల్లడించిన సీఎం, అన్ని వర్గాలకు సముచిత ప్రాతినిధ్యం కల్పించామని తెలిపారు. పార్లమెంట్ నియోజకవర్గాల్లో జరిగే పార్టీ కార్యక్రమాలకు అధ్యక్షులు, సెక్రటరీలు సమన్వయంతో పని చేయాలని సూచించారు. ఎవరు కార్యక్రమాలను సమర్థవంతంగా నిర్వహిస్తున్నారో నివేదికలు తెప్పిస్తామని స్పష్టం చేశారు. పొలిటికల్ గవర్నెన్స్‌లో పార్లమెంట్ కమిటీల పాత్ర కీలకమని చంద్రబాబు తెలిపారు. పార్లమెంట్ పరిధిలో చేపట్టే సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల్లో ఎమ్మెల్యేలు, ఎంపీలు, మంత్రులు, పార్లమెంట్ అధ్యక్షులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. పార్టీలో పదవులు ఇచ్చేటప్పుడు కార్యకర్తల అభిప్రాయాన్ని తప్పనిసరిగా పరిగణలోకి తీసుకుంటున్నామని తెలిపారు. జనసేన, బీజేపీలతో సమన్వయం చేసుకుంటూ పార్టీ కార్యక్రమాలు నిర్వహించాలని సూచించిన చంద్రబాబు.. 2024 ఎన్నికల్లో కూటమికి వచ్చిన ఓట్ల కంటే కనీసం పది శాతం అదనంగా సాధించాలనే లక్ష్యంతో పనిచేయాలని పిలుపునిచ్చారు. సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలతో కూటమి మరింత బలపడిందని అన్నారు. ఎన్నికల సమయంలో మాత్రమే కాకుండా, ప్రభుత్వ కార్యక్రమాలను ప్రజలకు వివరించేందుకు ఎప్పటికప్పుడు ప్రజల మధ్య ఉండాలని చంద్రబాబు సూచించారు. పార్టీ కంటే ముఖ్యమైనది ఏదీ లేదని, నిర్లక్ష్యం వహించిన వారిని పక్కనపెడతామని హెచ్చరించారు. పార్టీ సిద్ధాంతానికి కట్టుబడి పనిచేయాలని, వచ్చిన అధికారాన్ని నిలబెట్టుకోవడం నాయకత్వం, శ్రేణుల బాధ్యత అని పేర్కొన్నారు. కార్యకర్తే పార్టీకి అధినేత అని స్పష్టం చేసిన చంద్రబాబు.. ప్రతి కార్యకర్తకు న్యాయం జరిగినప్పుడే పార్టీ శాశ్వతంగా నిలుస్తుందన్నారు. గత ప్రభుత్వంలో కార్యకర్తలు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్నారని, పసుపు జెండా కోసం త్యాగాలు చేశారని గుర్తు చేశారు. ఏ పని జరిగినా కార్యకర్తలకు గుర్తింపు ఉండాలని, కార్యకర్తల ద్వారానే పనులు జరగాలన్నారు. సీమ ప్రాంతాన్ని హార్టికల్చర్ హబ్‌గా అభివృద్ధి చేస్తున్నామని, అనంతపురం జిల్లా ఆదర్శంగా ఉందని ప్రధాని మోదీ కూడా ప్రశంసించారని తెలిపారు. డబ్బులతో మాత్రమే రాజకీయాలు నడవవని, ప్రజల నమ్మకమే అసలైన బలం అని చంద్రబాబు స్పష్టం చేశారు. డీఎస్సీని సమయానికి నిర్వహించి ఉపాధ్యాయ పోస్టులు భర్తీ చేశామని, 6 వేల పోలీస్ ఉద్యోగాలు ఇచ్చామని తెలిపారు. స్టైఫండ్‌ను రూ.4,500 నుంచి రూ.12 వేల వరకు పెంచినట్టు చెప్పారు. కూటమి ప్రభుత్వం ఏర్పడే సమయానికి రాష్ట్రంలో రోడ్లు అధ్వాన్నంగా ఉన్నాయని, ఇప్పుడు పాత్ హోల్ ఫ్రీ రోడ్ల దిశగా అడుగులు వేస్తున్నామని పేర్కొన్నారు. పదవులు పొందిన వారి పనితీరును మూడు నెలలకు ఒకసారి సమీక్షిస్తామని, సరిగా పనిచేయకపోతే అవకాశం వేరొకరికి ఇస్తామని చంద్రబాబు స్పష్టం చేశారు. పార్టీలో జరుగుతున్న మార్పులకు అనుగుణంగా నేతలు, కార్యకర్తల్లో కూడా మార్పులు రావాలని సూచించారు. రాబోయే రోజుల్లో జరిగే అన్ని ఎన్నికల్లో గెలిచేలా సంకల్పంతో పనిచేయాలని పిలుపునిచ్చారు.

# కాంగ్రెస్ పార్టీ నుంచి బి ఆర్ ఎస్ పార్టీ లో చేరిన

### మెదక్ మున్సిపల్10వ వార్డ్ కౌన్సిలర్ అభ్యర్థి వనం లతా వెంకటేశం



**మెదక్ జిల్లా ప్రతినిధి జనవరి 27( రిపబ్లిక్ న్యూస్)** మెదక్ జిల్లా మెదక్ మున్సిపల్ పరిధిలో కాంగ్రెస్ పార్టీలో ఎంతో కష్టపడి పనిచేసిన వనం లతా వెంకటేశం కాంగ్రెస్ పార్టీ టికెట్ కు ఆశపడి బంగపడి బి ఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు పద్మా దేవేందర్ రెడ్డి గారి సమక్షంలో బి ఆర్ఎస్ పార్టీలో చేరారు కష్టపడ్డ ప్రతిఫలం దక్కనిచోట ఉండలేమని ఆత్మ గౌరవాన్ని నన్ను నమ్ముకున్న నా వార్డు ప్రజలను నాపై పెట్టుకున్న నమ్మకంతో వాళ్ల నమ్మకాన్ని వమ్ము చేయకుండా వాళ్ల సమస్యలు తీర్చడం కోసం వారికి ఎల్లవేళలా అందుబాటులో ఉండాలి అనే సంకల్పంతో ఈరోజు బి ఆర్ఎస్ పార్టీలో చేరడం జరిగింది దానితో 10వార్డ్ కౌన్సిలర్ బి ఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా బలపరిచి అవకాశం కల్పించిన పద్మా దేవేందర్ రెడ్డి గారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేసిన మీ వనం లతా వెంకటేశం

# రాయసముద్రం చెరువును పరిశీలించిన రంగనాథ్

### ఎఫ్‌టిఎల్ పరిధిలో పేదల ఇళ్ల జోలికి వెళ్లమని హామీ

### వరదముంపు నుంచి చెరువులను కాపాడడమే లక్ష్యమని వెల్లడి



సంగారెడ్డి,జ **జనవరి 27, (రిపబ్లిక్ న్యూస్):**జిల్లాలోని ఆర్సీపురంలోని రాయసముద్రం చెరువును హైడ్రా కమిషనర్ రంగనాథ్ స్వయంగా సందర్శించి, అక్కడ జరుగుతున్న పరిణామాలను పరిశీలించారు. రాయసముద్రం చెరువు పరిశీలనలో భాగంగా కమిషనర్ రంగనాథ్ మాట్లాడుతూ, సోషల్ మీడియాలో హైడ్రా గురించి జరుగుతున్న అసత్య ప్రచారాలను నమ్మవద్దని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ముఖ్యంగా ఎఫ్.టి.ఎల్ పరిధిలో ఇప్పటికే నిర్మించబడి, ప్రజలు నివాసం ఉంటున్న ఇళ్ల జోలికి హైడ్రా వెళ్లదని ఆయన స్పష్టమైన హామీ ఇచ్చారు. హైడ్రా రంగంలోకి దిగగానే ఇళ్లను నేలమట్టం చేస్తుందనే భయాన్ని ప్రజల మనసుల్లో నుంచి తొలగించే ప్రయత్నం చేశారు. నిబంధనల ప్రకారం చెరువుల రక్షణ ముఖ్యం అయినప్పటికీ, సామాన్యులను ఇబ్బంది పెట్టాలనే ఉద్దేశం తమకు లేదని ఆయన స్పష్టం చేశారు.చెరువుల విషయంలో హైడ్రా ప్రధాన లక్ష్యం వరద ముప్పును నివారించడం. ఇందులో భాగంగా చెరువు అలుగు ప్రవాహానికి అడ్డంగా ఉన్న నిర్మాణాల పట్ల కఠినంగా ఉండక తప్పదని ఆయన వివరించారు. ఒకవేళ అలుగు ప్రవాహానికి అడ్డంగా ఉండి, నీటి ప్రవాహానికి తీవ్ర ఆటంకం కలిగిస్తుంటే.. అలాంటి ఇళ్లను తొలగించడం తప్పనిసరి అవుతుందని చెప్పారు. అయితే, ఇలాంటి సందర్భాల్లో ఇళ్లను కోల్పోయే వారికి ప్రభుత్వం తరపున తగిన నష్టపరిహారం చెల్లిస్తామని ఆయన ప్రకటించారు. ఒకటి రెండు ఇళ్ల కోసం మొండిగా వ్యవహరిస్తే, భవిష్యత్తులో వరదలు వచ్చినప్పుడు లక్షలాది మంది ప్రజలు నీట మునిగి ఇబ్బంది పడాల్సి వస్తుందని, అలాంటి విపత్తును ఆపడమే హైడ్రా ప్రాధాన్యత అని వివరించారు. హైడ్రా తీసుకునే ప్రతి చర్య వెనుక ప్రజా ప్రయోజనం దాగి ఉంటుందని రంగనాథ్ తన పర్యటనలో నొక్కి చెప్పారు. లక్షలాది మంది ఇబ్బంది పడకుండా ఉండాలంటే కొన్ని కఠినమైన నిర్ణయాలు తీసుకోవాల్సి ఉంటుందని, కానీ అవి ఎప్పుడూ చట్టబద్ధంగా , మానవతా దృక్పథంతోనే ఉంటాయని భరోసా ఇచ్చారు. చెరువుల పునరుద్ధరణ , నాలాల ఆక్రమణల తొలగింపు ద్వారా నగరాన్ని వరద ముప్పు నుంచి కాపాడటమే తమ అంతిమ లక్ష్యమని ఆయన పేర్కొన్నారు.

# రెవెన్యూ ఆదాయ లక్ష్యాలను వందశాతం అధిగమించాలి.

### జిల్లా కలెక్టర్ శ్రీమతి జి. రాజకుమారి గణియా.

**నంద్యాల, జనవరి 27, (రిపబ్లిక్ న్యూస్):**
జిల్లాలో ప్రధాన ఆదాయ వనరులైన ఎక్సైజ్, వాణిజ్య పన్నులు, మైనింగ్, రిజిస్ట్రేషన్, రవాణా శాఖలకు కేటాయించిన వార్షిక ఆదాయ లక్ష్యాలను వందశాతం సాధించడమే కాకుండా అధిగమించే దిశగా అధికారులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ శ్రీమతి జి. రాజకుమారి సంబంధిత శాఖాధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో ఆదాయ వనరుల పెంపుపై నిర్వహించిన సమీక్ష సమావేశంలో జిల్లా కలెక్టర్ పాల్గొని శాఖల వారీగా ఆదాయ సాధన పురోగతిని సమీక్షించారు. ఈ సమావేశంలో డిఆర్ఓ రాము నాయక్‌తో పాటు ఎక్సైజ్, మైనింగ్, వాణిజ్య పన్నులు, రిజిస్ట్రేషన్, రవాణా శాఖల అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఆదాయం సృష్టించే శాఖల్లో వనరుల సమర్థ వినియోగం, క్షేత్రస్థాయి పర్యవేక్షణ, లక్ష్య సాధనపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. కేటాయించిన లక్ష్యాలను సాధించడంలో ఎట్టి పరిస్థితుల్లోనూ రాజీ పడకుండా కఠిన చర్యలు తీసుకుంటూ ముందుకు సాగాలని అధికారులను ఆదేశించారు. మైనింగ్ శాఖకు సవరించిన ఆర్థిక




లక్ష్యం రూ.250.50 కోట్లుగా ఉండగా, డిసెంబర్ వరకు కేవలం రూ.178 కోట్లు మాత్రమే సాధించారని కలెక్టర్ తెలిపారు. మిగిలిన లక్ష్యాన్ని చేరుకునేందుకు మైనింగ్ శాఖ అధికారులు ప్రత్యేక కార్యాచరణతో కృషి చేయాలని సూచించారు. వాణిజ్య పన్నుల శాఖలో గత ఏప్రిల్ నుండి జనవరి వరకు నిర్ణయించిన రూ.618.31 కోట్ల లక్ష్యానికి గాను రూ.496.02 కోట్లు మాత్రమే సాధించారని, ఇంకా సుమారు రూ.120 కోట్ల లక్ష్యం మిగిలి ఉన్నందున దానిని త్వరితగతిన సాధించేందుకు చర్యలు చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు. రిజిస్ట్రేషన్ శాఖ విషయానికి వస్తే, రూ.202 కోట్ల లక్ష్యాన్ని మించి రూ.210 కోట్లు సాధించినట్లు అధికారులు కలెక్టర్‌కు నివేదించారు. మార్చి నెలాఖరుకు ఈ ఆదాయాన్ని రూ.230 కోట్లకు పెంచగలమని సబ్-రిజిస్ట్రార్‌లు ఆశాభావం వ్యక్తం చేశారు. రవాణా శాఖ ద్వారా 202526 ఆర్థిక సంవత్సరంలో డిసెంబర్ వరకు రూ.120.40 కోట్ల లక్ష్యానికి గాను రూ.88.42 కోట్లు మాత్రమే వసూలైనట్లు రవాణా శాఖ అధికారులు కలెక్టర్‌కు వివరించారు. మిగిలిన లక్ష్య సాధనకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. ఎక్సైజ్ శాఖకు కేటాయించిన రూ.1200 కోట్ల వార్షిక లక్ష్యాన్ని అధిగమించేలా ప్రణాళికాబద్ధంగా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. గత ఆర్థిక సంవత్సరంతో పోల్చుకుంటూ రెవెన్యూ ఆదాయ శాఖల్లో వృద్ధి సాధించేలా ప్రణాళికలు రూపొందించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఆదాయం తెచ్చిపెట్టే వనరులపై నిరంతర పర్యవేక్షణ కొనసాగిస్తూ, లక్ష్య సాధనలో ఎలాంటి అలసత్వం ప్రదర్శించకుండా కట్టుదిట్టంగా పనిచేయాలని స్పష్టం చేశారు.

## కరడుగట్టిన నేరస్తుడు అళగురాజాను ఎన్‌కౌంటర్ చేసిన తమిళనాడు పోలీసులు

**జనవరి 27, (రిపబ్లిక్ న్యూస్):**



తమిళనాడులో మరోసారి పోలీస్ ఎన్‌కౌంటర్ కలకలం సృష్టించింది. పెరంబలూరు జిల్లాలో సోమవారం రాత్రి జరిగిన ఎదురుకాల్పుల్లో కరడుగట్టిన నేరగాడు అళగురాజా హతమయ్యాడు. పోలీసులపై దాడి చేసి తప్పించుకునేందుకు ప్రయత్నించగా ఆత్మరక్షణ కోసం కాల్పులు జరపాల్సి వచ్చిందని అధికారులు తెలిపారు. ఈ ఘటనలో అళగురాజా తలకు బుల్లెట్ తగిలి అక్కడికక్కడే మరణించాడు.

వివరాల్లోకి వెళితే.. హత్య, హత్యాయత్నం, బెదిరించి డబ్బు వసూలు చేయడం, కాంట్రాక్ట్ హత్యలు వంటి 30కి పైగా క్రిమినల్ కేసుల్లో అళగురాజా నిందితుడిగా ఉన్నాడు. అత్యంత ప్రమాదకరమైన నేరస్థుడిగా పేరున్న ఇతను, చాలా సంవత్సరాలుగా పోలీసులకు చిక్కకుండా జిల్లాలను మారుస్తూ పరారీలో ఉన్నాడు. ఇటీవల మరో నేరగాడు కాళిముత్తుపై జరిగిన దాడి కేసులో అళగురాజా కీలక పాత్ర పోషించినట్లు పోలీసులు గుర్తించారు. ఈ క్రమంలో, నిఘా వర్గాల సమాచారంతో మంగళమెట్ ఇన్‌స్పెక్టర్ నందకుమార్ నేతృత్వంలోని ప్రత్యేక బృందం ఆదివారం రాత్రి ఊటీలో అళగురాజాను, మరో ఆరుగురు అనుచరులను అరెస్ట్ చేసింది. అనంతరం, నిందితుడు దాచిపెట్టిన ఆయుధాలు, పేలుడు పదార్థాలను రికవరీ చేసేందుకు పెరంబలూరు జిల్లా తిరుమంతురై సమీపంలోని అటవీ ప్రాంతానికి తీసుకెళ్లారు. అక్కడ ఆయుధాలను వెలికితీస్తున్న సమయంలో అళగురాజా అకస్మాత్తుగా కొడవలితో పోలీసులపై దాడికి పాల్పడ్డాడు. లొంగిపోవాలని హెచ్చరించినా వినకుండా దాడిని కొనసాగించడంతో పోలీసులు ఆత్మరక్షణ కోసం కాల్పులు జరిపారు. ఈ దాడిలో ఓ పోలీసు అధికారికి గాయాలవగా, అతడిని ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం ఆయన ఆరోగ్యం నిలకడగా ఉంది. అళగురాజా మరణంతో పలు జిల్లాల్లో విస్తరించిన ఓ పెద్ద క్రిమినల్ నెట్‌వర్క్‌ను ఛేదించామని, అతని అనుచరులపై విచారణ కొనసాగుతోందని పోలీసులు వెల్లడించారు. ం

## బంగ్లాదేశ్ జైలు నుంచి 23 మంది భారత మత్స్యకారుల విడుదల.. విశాఖ వాసులు కూడా!

అమరావతి, **జనవరి 27, (రిపబ్లిక్ న్యూస్):**



ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని విశాఖకు చెందిన 9 మందితో సహా 23 మంది భారతీయ మత్స్యకారులు బంగ్లాదేశ్ జైలు నుంచి విడుదలయ్యారు. వీరు గత కొంతకాలంగా బాగేర్‌హట్ జైలులో ఉంటున్నారు. జైలు అధికారులుఈరోజు మధ్యాహ్నం 11 గంటలకు వారిని బంగ్లాదేశ్ కోస్ట్ గార్డుకు అప్పగించారు.

ఈ సమయంలో భారత హైకమిషన్, హోం వ్యవహారాల మంత్రిత్వ శాఖ, విదేశాంగ మంత్రిత్వ శాఖ అధికారులు, పోలీసులు, జిల్లా పరిపాలన ఎగ్జిక్యూటివ్ మేజిస్ట్రేట్ హాజరయ్యారు. కోస్ట్ గార్డు సిబ్బంది విడుదలైన మత్స్యకారులను భారీ భద్రతతో మోంగ్లా సీపోర్ట్ కు తీసుకువెళ్లారు. గురువారం వారిని బంగ్లాదేశ్-భారత్ సముద్ర సరిహద్దు మధ్యలో ఇండియన్ కోస్ట్ గార్డుకు అప్పగించే అవకాశం ఉంది. అక్టోబర్ 2025లో ఈ మత్స్యకారులు బంగ్లాదేశ్ జలాల్లోకి ప్రవేశించడంతో ఆ దేశ అధికారులు వారిని అరెస్టు చేశారు. రెండు దశల్లో ఈ మత్స్యకారులు అరెస్టయ్యారు. బంగ్లాదేశ్ నావికాదళం మొదటిసారి 14 మందిని, రెండోసారి 9 మంది మత్స్యకారులను అదుపులోకి తీసుకుంది. నాటి నుంచి వీరు బాగేర్‌హట్ జైల్లో ఉన్నారు.

## పడిపోతున్న డాలర్.. నిలకడగా రూపాయి

అమరావతి **జనవరి 27, (రిపబ్లిక్ న్యూస్):**



ప్రపంచ కరెన్సీ మార్కెట్లలో తీవ్ర ఒడుదొడుకులు కొనసాగుతున్నాయి. ప్రధాన కరెన్సీలతో పోలిస్తే అమెరికా డాలర్ బలహీనపడుతుండగా, భారత రూపాయి మాత్రం స్థిరంగా కొనసాగుతోంది. డాలర్ బలహీనత కారణంగా భారత్‌లోకి విదేశీ సంస్థాగత పెట్టుబడులు (ఖీ××) పెరిగే అవకాశం ఉందని ఎమ్‌కే వెల్త్ మేనేజ్‌మెంట్ లిమిటెడ్ మంగళవారం విడుదల చేసిన నివేదికలో అంచనా వేసింది. అమెరికా ఫెడరల్ రిజర్వ్ వడ్డీ రేట్లను మరింత తగ్గించవచ్చన్న అంచనాలు, అంతర్జాతీయ పరిణామాల కారణంగా డాలర్ విలువ పడిపోతోందని నివేదిక పేర్కొంది. ప్రస్తుతం డాలర్‌తో పోలిస్తే రూపాయి మారకం విలువ సుమారు రూ.90 వద్ద నిలకడగా ఉందని, స్వల్పకాలంలో ఇదే స్థాయిలో కన్సాలిడేట్ కావొచ్చని మార్కెట్ వర్గాలు భావిస్తున్నట్లు తెలిపింది. భారత్ నికర దిగుమతిదారుగా ఉండటం రూపాయిపై భారం మోపుతున్నప్పటికీ, విదేశీ పెట్టుబడులకు అవకాశాలు మెరుగుపడటం మద్దతుగా నిలుస్తుందని వివరించింది. గత 18 నెలలుగా భారత ఈక్విటీ మార్కెట్లలో విదేశీ సంస్థలు నికర అమ్మకందారులుగా ఉన్నాయి. దీంతో పలు రంగాల్లో షేర్ల విలువ ఆకర్షణీయంగా మారింది. అమెరికాలో వడ్డీ రేట్లు తగ్గితే, డాలర్‌పై రాబడి తగ్గి, భారత్ వంటి వర్ధమాన మార్కెట్ల వైపు పెట్టుబడిదారులు మొగ్గు చూపే అవకాశం ఉందని విశ్లేషకులు అంటున్నారు. "బలహీనపడిన డాలర్, వర్ధమాన మార్కెట్ల వైపు పెట్టుబడుల మళ్లింపు వంటివి అవకాశాలను, అదే సమయంలో నష్టభయాలను కూడా సృష్టిస్తున్నాయి. భారత్‌లో స్థిరమైన ఆర్థిక పరిస్థితుల నేపథ్యంలో విదేశీ పెట్టుబడులు కొనసాగితే, ప్రపంచ ఒడుదొడుకులు ఉన్నప్పటికీ రూపాయి ప్రస్తుత స్థాయిలోనే కొనసాగవచ్చు" అని ఎమ్‌కే వెల్త్ మేనేజ్‌మెంట్ సేల్స్ హెడ్ పరాగ్ మోరే వివరించారు. 2025 ప్రారంభం నుంచి డాలర్ ఇండెక్స్ దాదాపు 9 శాతం పడిపోయి 98.60 వద్ద ఉంది. అయితే, సముద్ర రవాణా మార్గాలకు అంతరాయాలు లేదా ముడిచమురు సరఫరాలో సమస్యలు తలెత్తితే స్వల్పకాలంలో డాలర్‌కు మళ్లీ డిమాండ్ పెరిగే ప్రమాదం ఉందని, కాబట్టి హెడ్జింగ్ వ్యూహాలు పాటించడం మంచిదని నివేదిక సూచించింది.

## ఇకపై ఎక్కడి నుంచైనా మొబైల్ నంబర్ అప్ డేట్ చేసుకునే వీలు

### ఈ నెల 28 నుంచి అమలు రానున్న సదుపాయం!

### యూఐడీఏఐ కీలక ప్రకటన

అమరావతి **జనవరి 27, (రిపబ్లిక్ న్యూస్)::**




ఆధార్ కార్డు సేవలను మరింత సరళతరం చేయడానికి భారత విశిష్ట గుర్తింపు ప్రాధికార సంస్థ (యూఐడీఏఐ) కీలక నిర్ణయం తీసుకుంది. ఆధార్ తో అనుసంధానమైన మొబైల్ నంబర్ ను అప్ డేట్ చేసుకునే విషయంపై కీలక ప్రకటన చేసింది. ఇకపై ఎక్కడి నుంచైనా మొబైల్ నెంబర్ ను అప్ డేట్ చేసుకునే సదుపాయం కల్పించనుంది. దీని కోసం త్వరలో కొత్త వ్యవస్థను ప్రవేశపెట్టనున్నట్లు తెలిపింది. ఆధార్ సేవలను మరింత సౌకర్యవంతంగా వినియోగించుకునేలా చేయడమే దీని ఉద్దేశమని తెలిపింది. ఈ నెల 28 తర్వాత ఈ సౌకర్యం అందుబాటులోకి తీసుకురానున్నట్లు

# యువగళం పాదయాత్రకు మూడేళ్లు పూర్తి

### లోకేశ్‌కు అభినందనలు తెలిపిన మంత్రులు, పార్టీ నేతలు -పార్టీ కార్యాలయంలో కేక్ కట్ చేసి సంబరాలు

అమరావతి, **జనవరి 27, (రిపబ్లిక్ న్యూస్):**



యువగళం పాదయాత్ర ప్రారంభించి మూడేళ్లు పూర్తయ్యాయి. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయం ఎన్టీఆర్ భవన్‌లో టీడీపీ నేతలు ఘనంగా సంబరాలు చేసుకున్నారు. మంగళవారం ఉదయం పార్టీ కార్యాలయానికి చేరుకున్న టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, మంత్రి నారా లోకేశ్‌కు టీడీపీ నేతలు పెద్దఎత్తున శుభాకాంక్షలు తెలిపారు. యువగళం పాదయాత్ర మూడేళ్ల సందర్భాన్ని గుర్తుచేస్తూ లోకేశ్‌తో కేక్ కట్ చేయించి సంబరాలు చేసుకున్నారు. ఏపీ రాజకీయాల్లో యువగళం పాదయాత్ర గేమ్ ఛేంజర్‌గా నిలిచిందని ఆ పార్టీ నేతలు కొనియాడారు. రాష్ట్రంలో కోట్లాది మంది ప్రజల ఆశలు, ఆకాంక్షలను ప్రతిబింబిస్తూ ప్రజా చైతన్యమే లక్ష్యంగా యువగళం సాగిందని గుర్తుచేసుకున్నారు. 2023 జనవరి 27న కుప్పంలోని శ్రీ వరదరాజస్వామి పాదాల చెంత ప్రారంభమైన యువగళం పాదయాత్ర.. 11 ఉమ్మడి జిల్లాల్లో 97 అసెంబ్లీ నియోజకవర్గాలు, 232 మున్సిపాలిటీలు/ మండలాలు, 2,097 గ్రామాల మీదుగా 226 రోజుల పాటు 3,132 కిలోమీటర్ల మేర కొనసాగింది. లోకేశ్

పాదయాత్ర నిర్వహించిన 97 అసెంబ్లీ నియోజకవర్గాల్లో 90 స్థానాల్లో కూటమి అభ్యర్థులు విజయం సాధించడం ఈ యాత్ర విజయానికి నిదర్శనంగా నిలిచింది. లోకేశ్‌కు రాష్ట్ర పార్టీ అధ్యక్షుల్లు పల్లా శ్రీనివాసరావు, మంత్రులు అచ్చెన్నాయుడు, కొల్లు రవీంద్ర, ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు, ఎమ్మెల్యేలు ఏలూరి సాంబశివరావు, సోమిరెడ్డి, యార్లగడ్డ వెంకట్రావు, ఉగ్ర నరసింహారెడ్డి, గణబాబు, ఆదిరెడ్డి వాసు, ఎంఎస్ రాజు, ఎమ్మెల్సీలు భూమిరెడ్డి, వేపాడ, గ్రీష్మ, కార్పొరేషన్ ఛైర్మన్లు, తదితరులు అభినందనలు తెలియజేశారు. పార్టీ కేంద్ర కార్యాలయం ఎన్టీఆర్ భవన్‌లో లోకేశ్‌ను కలిసి శు భాకాంక్షలు తెలిపారు మహిళా మంత్రులు అనిత, సవిత. ఈ సందర్భంగా పాదయాత్ర ప్రారంభం నాటి స్మృతులను నేతలు గుర్తుచేసుకున్నారు. నేడు ప్రజలు సంతోషంగా, ప్రశాంతంగా ఉండటానికి యువగళం పాదయాత్రది ప్రధాన పాత్ర అని మంత్రులు అన్నారు. ఎన్నో నిర్బంధాలు, ఆటంకాలను తట్టుకుంటూ, ప్రభుత్వ అవమానాలను భరిస్తూ.. ప్రజల కోసం నాడు లోకేశ్ పాదయాత్ర కొనసాగించారని తెలిపారు. నేడు తమకు పదవులు వచ్చాయంటే అందుకు కారణం కూడా యువగళం పాదయాత్రే అని మంత్రులు వెల్లడించారు.

---------------

# రాజధాని అమరావతికి చట్టబద్ధత కల్పించాలి

### 16 ఏళ్ల లోపు యవతకు సోషల్ మీడియాను దూరం చేయాలి

### పొగాకుపై సెస్ బదులు జిఎస్టీతో తీవ్ర గందరగోళం


### అఖిలపక్ష భేటీలో టిడిపి ఎంపి లావు శ్రీకృష్ణదేవరాయలు డిమాండ్



అమరావతి, **జనవరి 27, (రిపబ్లిక్ న్యూస్):**ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతికి చట్టబద్ధత కల్పించాలని ఢిల్లీలో జరిగిన అఖిలపక్ష సమావేశంలో టీడీపీ పార్లమెంటరీ నేత లావు శ్రీకృష్ణదేవరాయలు ప్రభుత్వాన్ని కోరారు. అఖజలపక్ష భేటీలో ఆయన టిడిపి పక్షాన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏపీ ప్రయోజనాలతో పాటు దేశవ్యాప్త సమస్యలను లేవనెత్తినట్లు ఎంపీ తెలిపారు. సమావేశం అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. భేటీలో ప్రధానంగా 16 ఏళ్లలోపు యువతకు సోషల్ మీడియా అందుబాటులో లేకుండా నిషేధించాలనే అంశంపై పార్లమెంట్‌లో చర్చ జరగాలని కోరినట్లు తెలిపారు. పొగాకుపై సెస్ స్థానంలో జీఎస్టీ ప్రవేశపెట్టడం వల్ల చాలా గందరగోళ పరిస్థితి ఏర్పడిందన్నారు. పొగాకు వాణిజ్యం స్తంభించి పోయిందని.. ఆంధ్రప్రదేశ్, కర్ణాటక రైతుల్లో తీవ్ర ఆందోళన నెలకొందని తెలిపారు. ఈ అంశంపై చర్చ జరిగి సమస్య పరిష్కారం జరగాలని కోరానన్నారు. ఛార్జ్‌షీట్ నమోదైనా చాలా మంది క్రియాశీలక రాజకీయాల్లో చురుగ్గా పాల్గొంటున్నారని, ఈ అంశంపైనా పార్లమెంటులో చర్చ అవసరమని లేవనెత్తినట్టు ఎంపీ చెప్పారు. పూర్వోదయ పథకం కింద ఒడిశా, పశ్చిమ బెంగాల్ రాష్ట్రాలను చేర్చినట్లే ఆంధ్ర ప్రదేశ్‌కూ ఈ పథకం వర్తింపజేయాలని.. దీనిపై చర్చ జరగాలని కోరినట్లు తెలిపారు. గతంలో జల్ జీవన్ మిషన్ కింద ఏపీకి 26 వేల కోట్లు మంజూరైనా.. రాష్ట్ర వాటా కింద నిధులు సమకూర్చాల్సి వస్తుందని, కేవలం రూ.2 వేల కోట్ల కేంద్ర నిధులు మాత్రమే వినియోగించుకున్నారని ఆయన విమర్శించారు. ప్రస్తుతం పెద్ద మొత్తంలో నిధులు సమకూర్చగలిగితే రాష్ట్రం వినియోగించుకునేందుకు సిద్ధంగా ఉందని, ఈ అంశంపై చర్చ జరగాలని ప్రతిపాదించామని లావు శ్రీకృష్ణదేరాయలు పేర్కొన్నారు. ఢిల్లీలో కేంద్ర పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి కిరణ్ రిజిజు, రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ నేతృత్వంలో అఖిలపక్ష సమావేశం జరిగింది. రానున్న పార్లమెంట్ బడ్జెట్ సమావేశాల నేపథ్యంలో అఖిలపక్ష భేటీ నిర్వహించింది కేంద్రం. ఈ సమావేశానికి వివిధ పార్టీల లోక్‌సభ, రాజ్యసభ ఫ్లోర్ లీడర్లు హాజరయ్యారు. టీడీపీ పార్లమెంటరీ నేత లావు శ్రీకృష్ణదేవరాయలు, వైసీపీ నుంచి మిథున్ రెడ్డి, పిల్లి సుభాశ్ చంద్రబోస్, బీఆర్‌ఎస్ నుంచి కేఆర్.సురేశ్ రెడ్డి ఈ సమావేశంలో పాల్గొన్నారు.

# విజయసాయిరెడ్డి సైతం పాదయాత్ర...

## జగన్ కంటే ముందే ?





అమరావతి, **జనవరి 27, (రిపబ్లిక్ న్యూస్):**

వైసీపీ మాజీ నేత, మాజీ ఎంపీ వి విజయసాయిరెడ్డి నేను సైతం అంటూ పాదయాత్రకు సిద్ధపడుతున్నారని ప్రచారం సాగుతోంది. విజయసాయిరెడ్డి తాజాగా ఒక స్టేట్మెంట్ ఇచ్చారు. తాను రాజకీయాల నుంచి తప్పుకోలేదు అని. అంతే కాదు జస్ట్ గ్యాప్ మాత్రమే ఇచ్చాను అని. గత ఏడాది జనవరి 25న తాను రాజకీయాల నుంచి తప్పుకోవాలని అనుకున్నాను అని ఈ ఏడాదితో తాను పెట్టుకున్న గడువు పూర్తి అయింది అని చెప్పకనే చెప్పారు. అందువల్ల తాను రాజకీయంగా ఇంకా చురుకుగా ఉంటాను అని సంకేతాలు ఇచ్చేశారు. అంతే కాదు తాను చేరబోయేది ఏ పార్టీలో అన్నది కూడా తొందరలో చెబుతాను అని ఆయన అంటున్నారు. ాశ్రీంశీ =ఖుం – 'అమరావతి'పై కేంద్రం బిల్లు.. వైసీపీ స్టాండ్ ఇదే.. జనంలోకి వెళ్లి మరీ : ఇదిలా ఉంటే విజయసాయిరెడ్డి ఏపీ రాజకీయాల్లో చాలా కాలం పాటు ఉన్నారు. ఆయనకు ఏపీ రాజకీయాల మీద అవగాహన ఉంది. దాంతో ఆయన ప్రజలలో ఏముందో జనం భావన ఏమిటి అన్నది తెలుసుకోవడానికి పాదయాత్రకు సిద్ధమవుతున్నారు అని అంటున్నారు. అంతే కాదు ప్రతీ జిల్లాలో ఆయనకు వైసీపీ నుంచి తెలిసిన వారు ఉన్నారు. దాంతో ఆయన జనంలోకి వెళ్తే ఆదరణ ఎలా ఉంటుందో అలాగే తనతో నడచి వచ్చే వారు ఎవరో స్వయంగా తెలుసుకుంటారు అని అంటున్నారు. ఆ మీదట అన్నీ ఆలోచించి కీలక నిర్ణయం దిశగా అడుగులు వేయవచ్చు అన్నది విజయసాయిరెడ్డి మాస్టర్ ప్లాన్ గా ఉంది అని అంటున్నారు.

విజయసాయిరెడ్డికి బీజేపీ పెద్దలతో మంచి సంబంధాలు ఉన్నాయని అంటారు. అయితే బీజేపీ ఏపీ కూటమిలో ఉంది. దాంతో బీజేపీలో చేరేందుకు ఆయనకు అవకాశాలు తక్కువగా ఉన్నాయని ప్రచారం అయితే చాలా కాలంగా సాగుతోంది. దాంతో బీజేపీతో చేరడం కంటే సొంతంగా తాజకీయం చూసుకోవాలన్న రెండవ ఆలోచన కూడా విజయసాయిరెడ్డి చేస్తున్నారు అని అంటున్నారు. అంటే సొంతంగా పార్టీ పెట్టి దానిని ఏపీలో విస్తరించాలని చూస్తున్నారు అని అంటున్నారు.
: ఈ మధ్యనే విజయసాయిరెడ్డి శ్రీకాకుళం జిల్లా పర్యటనకు వచ్చినపుడు కొత్త పార్టీ అవసరం అయితే తానే స్థాపిస్తాను అని కూడా సంచలన ప్రకటన చేశారు. ఇపుడు అందులో భాగంగనే ఆయన జనంలోకి వెళ్తున్నారు అని అంటున్నారు. ఇదిలా ఉంటే విజయసాయిరెడ్డి పాదయాత్ర ఈ ఏడాది జూన్ లో స్టార్ట్ అవుతుంది అని అంటున్నారు. ఈ పాదయాత్ర ద్వారా ఆయన ప్రజలతో మమేకం అయి ఏపీ ప్రజల ఆలోచనలు రాష్ట్రంలో కొత్త పార్టీకి ఉండే అవకాశాలు రాజకీయ శూన్యత ఏ మేరకు ఉంది అన్నది కూడా అంచనా వేసుకుంటారు అని చెబుతున్నారు. అంతే కాదు జనసేన మాదిరిగా తన పార్టీని బీజేపీకి సన్నిహితంగా మార్చే ఆలోచనలో కూడా ఆయన ఉన్నారని చెబుతున్నారు.
: వైసీపీ అధినేత జగన్ పాదయాత్రను 2027 మధ్యలో ప్రారంభించనున్నారు. ఈ మేరకు ఆయనే స్వయంగా ప్రకటించారు. అయితే ఇపుడు జరుగుతున్న ప్రచారం బట్టి చూస్తే జగన్ కంటే ఏడాది ముందే విజయసాయిరెడ్డి జనంలోకి వెళ్తారు అని అంటున్నారు. అలా విజయసాయిరెడ్డి పాదయాత్ర సాగబోతోంది అని అంటున్నారు. మరి విజయసాయిరెడ్డి పాదయాత్ర గురించి వస్తున్న వార్తలు కానీ జరుగుతున్న ప్రచారం కానీ వాస్తవ రూపం దాల్చితే ఏపీ రాజకీయాల్లో ప్రకంపనలు పుట్టే అవకాశాలు అయితే ఉంటాయని అంటున్నారు. చూడాలి మరి ఏమి జరుగుతుందో.

## బాల కార్మిక నిర్మూలనకు సమన్వయ చర్యలు తప్పనిసరి


**చైల్డ్ లేబర్ డ్రైవ్‌లో నిర్లక్ష్యం చేస్తే కఠిన చర్యలు జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి హెచ్చరిక**



**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ జనవరి 27)**జిల్లాలో బాల కార్మికులను పూర్తిగా నిర్మూలించేందుకు సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలని జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్‌లో బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన, పునరావాసంపై జిల్లా స్థాయి టాస్క్ ఫోర్స్ కమిటీ సమావేశాన్ని కలెక్టర్ నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, నేషనల్ కమిషన్ ఫర్ ప్రొటెక్షన్ ఆఫ్ చైల్డ్ రైట్స్ ఆదేశాల మేరకు జనవరి 26 నుంచి మార్చి 31 వరకు నిర్వహిస్తున్న చైల్డ్ లేబర్ డ్రైవ్ కార్యక్రమంలో భాగంగా బాల కార్మికులను గుర్తించి వెంటనే రక్షించి పునరావాస కేంద్రాలకు పంపేలా చర్యలు తీసుకోవాలన్నారు. బాల కార్మికులను నియమించిన యాజమాన్యాలపై సెక్షన్ 3ఎ ప్రకారం కేసులు నమోదు చేసి కోర్టులో హాజరుపరిచేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.రక్షించబడిన పిల్లలకు కౌన్సెలింగ్ అందించి, అవసరమైతే సోషల్ వెల్ఫేర్, బీసీ వెల్ఫేర్ లేదా ఎడ్యుకేషన్ డిపార్ట్‌మెంట్ హాస్టళ్లలో చేర్పించాలని సూచించారు. అలాగే వారికి మెడికల్ పరీక్షలు నిర్వహించి, సైకియాట్రిస్ట్ ద్వారా ప్రత్యేక కౌన్సెలింగ్ ఏర్పాటు చేయాలని తెలిపారు. బాల కార్మికులను సరఫరా చేసే మధ్యవర్తులపై కఠిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ స్పష్టం చేశారు.గత మూడు నెలల్లో నిర్వహించిన తనిఖీల వివరాలను కార్మిక శాఖ అధికారులను కలెక్టర్ అడగగా, ప్రతి బుధవారం 'ఆపరేషన్ ముస్కాన్'తో పాటు ఇతర తనిఖీలు నిర్వహించి ఇద్దరిని పట్టుకున్నట్లు అధికారులు తెలిపారు. అయితే, కేవలం బుధవారం మాత్రమే కాకుండా వారంలో వేర్వేరు రోజుల్లో ఆకస్మిక తనిఖీలు నిర్వహించాలని కలెక్టర్ ఆదేశించారు.వారానికి ఎన్ని తనిఖీలు నిర్వహించారనే వివరాలను ఫోటోలు, డేట్, టైమ్ స్టాంప్‌తో సహా చైల్డ్ ప్రొటెక్షన్ అధికారికి సమర్పించాలని సూచించారు. కార్మిక శాఖ సిబ్బంది పనితీరులో నిర్లక్ష్యం కనిపిస్తే కఠిన చర్యలు తప్పవని కలెక్టర్ హెచ్చరించారు.ఈ సమావేశంలో కార్మిక శాఖ అధికారి వెంకటేశ్వర్లు, ఐసిడిఎస్ పీడీ విజయ, డీఈఓ సుధాకర్, సాంఘిక సంక్షేమ అధికారి రాధిక, ఫ్యాక్టరీస్ ఇన్‌స్పెక్టర్ నారాయణరెడ్డి, చైల్డ్ వెల్ఫేర్ కమిటీ చైర్‌పర్సన్ జుబేదాబేగం, చైల్డ్ ప్రొటెక్షన్ ఆఫీసర్ శారద తదితరులు పాల్గొన్నారు.

## ఉన్నత విద్యను వ్యాపారం చేయడం కోసమే వికసిత భారత్ శిక్షా అధిష్టాన్

**యు.ఎస్.ఎఫ్.ఐ జాతీయ ప్రధాన కార్యదర్శి మాదం తిరుపతి**







**నంద్యాల, జనవరి 27, (రిపబ్లిక్ న్యూస్):** యు.ఎస్.ఎఫ్.ఐ రాష్ట్ర కమిటీ సమావేశం స్థానిక సునీత వొకేషనల్ కళాశాలలో నిర్వహించారు. భారత ఐక్య విద్యార్థి ఫెడరేషన్ (యుఎస్ఎఫ్ఐ) రాష్ట్ర కమిటీ సమావేశానికి ముఖ్యఅతిథిగా భారత ఐక్య విద్యార్థి ఫెడరేషన్ జాతీయ ప్రధాన కార్యదర్శి మాదం తిరుపతి హాజరు అయ్యారు ఈ కార్యక్రమంను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ ఉన్నత విద్యను వ్యాపారం చేయడానికి కేంద్ర ప్రభుత్వం వికసిత భారత్ శిక్షా అధిష్టాన్ చట్టాన్ని కేంద్ర ప్రభుత్వం తీసుకొస్తుందని అన్నారు. దేశంలో వైద్య, న్యాయవిద్య మినహా మిగిలిన అన్ని ఉన్నత విద్యాసంస్థలను ఒకే గొడుగు కిందికి తీసుకువచ్చే కుట్ర చేస్తుందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. దీనివలన విద్య అనేక మందికి దూరమవుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విధానాన్ని దేశవ్యాప్తంగా విద్యార్థులు మేధావులు ప్రజాసంఘాల నాయకులు దేశ ప్రజానీకం కలిసికట్టుగా వ్యతిరేకించాలని కోరారు. ఈ అధిష్టాన్ విధానం వల్ల ఇతర సంస్థల పేర్లను రద్దు చేసి విద్యను ఒక




వర్గం చెందిన రాజకీయ దృక్పథాన్ని తెలియజేయడానికి ఉపయోగపడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వానికి ఏ మాత్రం చిత్తశుద్ధి ఉన్న పేర్ల మార్పు పై శ్రద్ధ పెట్టకుండా ఉన్నత విద్యాభివృద్ధి కోసం నాణ్యమైన విద్య ప్రమాణాలతో కూడిన విద్య అందించడం కోసం కృషి చేయాలని డిమాండ్ చేశారు తగిన బడ్జెట్ కేటాయించని కేంద్ర ప్రభుత్వం పేర్ల మార్పుతో ఏం సాధిస్తుందని కేంద్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు కేంద్ర ప్రభుత్వ విధానాల పట్ల విద్యార్థి సంఘాలు పెద్ద ఎత్తున ఆందోళన చేయాల్సిన అవసరం ఉందని తెలియజేశారు.

విద్యారంగా అభివృద్ధి కోసం భవిష్యత్తులో దేశ రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాలు చేపడతామని అదేవిధంగా రాష్ట్రప్రభుత్వం తక్షణమే సంక్షేమ హాస్టల్ విద్యార్థులను దృష్టిలో పెట్టుకొని విద్యార్థులకు ఫీజు రీయింబర్స్మెంట్ లను మంజూరు చేయాలని కోరారు. అనేక సంక్షేమ హాస్టళ్లకు సరైన వసతులు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అలాంటి సంక్షేమ హాస్టల్లో అభివృద్ధి కోసం ప్రత్యేక బడ్జెట్ కేటాయించాలని అన్నారు. అదేవిధంగా మార్కుల కోసం ర్యాంకుల కోసం విద్యార్థులను వేధించే విద్యాసంస్థల గుర్తింపు రద్దు చేయాలని ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా విద్యార్థులను సమయ పాలన లేకుండా వేధించే విద్యాసంస్థలపై విచార జరపాలని కోరారు ఈ రాష్ట్ర ముఖ్య నాయకుల సమావేశంలో రాష్ట్ర కార్యదర్శి సందెపోగు ఉదయ్ కుమార్ రాష్ట్ర అధ్యక్షుడు పవన్ నంద్యాల జిల్లా కార్యదర్శి నరసింహారెడ్డి కర్నూలు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఆర్యన్ సందీప్ రాష్ట్ర నాయకులు ప్రేమ్ కుమార్,కిషోర్, అభి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీకృష్ణదేవరాయలు జయంతి వేడుకలు






**నంద్యాల జనవరి 27( రిపబ్లిక్ న్యూస్) :** నంద్యాల జిల్లా కాప్స్ రాక్స్ ఆఫీస్ నందు జిల్లా అడ్మిన్ చెన్నంశెట్టి. శ్రీనివాసులు,కోఆర్డినేటర్ కామిని. మల్లికార్జున ఆధ్వర్యంలో శ్రీకృష్ణదేవరాయల వారి 556వ జయంతి వేడుకలు, కాప్స్ రాక్స్ క్యాలండర్స్ ను ఆవిష్కరణ కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శ్రీకృష్ణదేవరాయల యొక్క పరిపాలనదక్షిత,నాయకత్వ పటిమ,గొప్పతనం గురించి వక్తలు వివరించడం జరిగింది.అదేవిధంగా రాబోయే రోజుల్లో శ్రీకృష్ణదేవరాయలు వారి జయంతిని ప్రభుత్వమే అధికారికంగా ప్రకటించి వేడుకలు చేయాలని డిమాండ్ చేశారు.భవిష్యత్తులో శ్రీకృష్ణదేవరాయల వారి ఆశయాల సాధన కోసం కృషి చేయాలని బలిజ కుటుంబ సభ్యులందరూ కృషిచేయాలని తెలిపారు .ఈ కార్యక్రమంలో కవి కొప్పుల ప్రసాద్ కి సన్మానం చేయడం జరిగింది.పట్టణ అడ్మిన్స్ పగడాల నాగేశ్వరయ్య, సిఆర్ఐ శ్రీను, తోటరామయ్య, గుద్దేటి వెంకటేశ్వర్లు, గోపిశెట్టి సుబ్బయ్య, జ్వాల తిరుమలేష్, చందా చంద్రమోహన్,తోట వెంకటేశ్వర్లు,సంగా శ్రీకాంత్, తోట భూపాల్, కామేశ్వరరావు, నాగేశ్వరరావు, పత్తి మహేష్, కొమ్మ శ్రీహరి మరియు మండలాల అడ్మిన్స్ బద్రి సుబ్బరాయడు ,మనోహర్,రొద్ద సురేష్ ,నోస్సం చంద్రశేఖర్,గొస్పాడు సురేష్,ఇస్కాల రమణ,అడపా వేంకటేశ్వర్లు, మాధవ్,సాయి రాయల్ మరియు కాప్స్ రాక్స్ క్రియాశీలక సభ్యులు పాల్గొని విజయవంతం చేయడం జరిగింది.

## పిజిఆర్ఎస్, రెవిన్యూ క్లినిక్స్ అర్జీలను వెంటనే పరిష్కరించాలి

**వీడియో కాన్ఫరెన్స్‌లో అధికారులకు ఆదేశించిన జిల్లా కలెక్టర్ డా. ఏ. సిరి**





**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ జనవరి 27)**పిజిఆర్ఎస్, రెవిన్యూ క్లినిక్స్‌లో వచ్చిన అర్జీలను నిర్దిష్ట గడువులో పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ. సిరి అధికారులను ఆదేశించారు.మంగళవారం జిల్లా కలెక్టర్, జిల్లా జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్‌తో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఆర్డీవోలు, తహసీల్దారులు, మండల సర్వేయర్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రెవిన్యూ క్లినిక్, పిజిఆర్ఎస్, ఐవీఆర్ఎస్, మ్యూటేషన్లు, క్యాస్ట్ సుమోటో, పీపీబీ, రీసర్వే అంశాలపై సమగ్రంగా సమీక్షించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, తహసీల్దారులు వచ్చిన అర్జీలను సమగ్రంగా పరిశీలించి ప్రజలకు త్వరితగతిన న్యాయం చేకూర్చాలని సూచించారు. 22ఏ చుక్కల భూముల సమస్యలు ఆర్డీవో ద్వారా ఉత్తర్వులు వచ్చిన అనంతరమే క్లోజ్ చేయాలని ఆదేశించారు. ఆర్ఓఆర్, ల్యాండ్ కన్సెషన్, అసైన్మెంట్, ఎక్స్టెంట్ వెరియేషన్ వంటి కేసులు మళ్లీ రీఓపెన్ కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు.డ్రాఫ్ట్ పట్టాదార్ పాస్‌బుక్ పంపిణీ, ఈకేవైసీ ప్రక్రియలను తప్పుల్లేకుండా నిర్వహించాలని జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్ ఆదేశించారు. క్యాస్ట్ సుమోటో కేసుల్లో మైగ్రేటెడ్, మరణించిన లేదా అందుబాటులో లేని వారి కేసులను వెంటనే పరిష్కరించాలని తెలిపారు. రీసర్వేలో ఎక్స్టెంట్ వెరియేషన్ లేకుండా, సర్వేలో ఎలాంటి సమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు.ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో ఎస్‌డీసీ నాగప్రసూన, తహసీల్దారులు వెంకటేశ్వర్లు, శ్రీనాథ్, ప్రకాష్‌బాబు, ఏడీ సర్వే మునికన్నన్‌తో పాటు ఆదోని, పత్తికొండ, కర్నూలు ఆర్డీవోలు అజయ్ కుమార్, భరత్ నాయక్, సందీప్ కుమార్, తహసీల్దారులు మరియు మండల సర్వేయర్లు పాల్గొన్నారు.


## ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి నేర నియంత్రణకు కృషి చేయండి

**రోడ్డు ప్రమాదాలు, సైబర్ నేరాలు, మహిళలపై జరిగే నేరాలపై అవగాహన కల్పించండి**

**జిల్లా పోలీసు అధికారులతో నేర సమీక్షా సమావేశం నిర్వహించిన జిల్లా ఎస్పీ**







**నంద్యాల క్రైం, జనవరి 27, (రిపబ్లిక్ న్యూస్):** పట్టణంలోని బొమ్మలసత్రం వద్ద గల జిల్లా పోలీస్ కార్యాలయంలో మంగళవారం జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్ జిల్లా పోలీసు అధికారులతో నేర సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశం నందు పోలీస్ స్టేషన్ల వారీగా పెండింగ్ కేసులు వాటి స్థితిగతులు, నమోదైన కేసుల్లో నిందితుల అరెస్టు, కేసుల దర్యాప్తు తీరుతెన్నులు వాటి పురోగతిపై సంబంధిత పోలీస్ అధికారులతో ఆరా తీసి సమీక్షా నిర్వహించి నేరనియంత్రణకు,పెండింగ్ కేసుల దర్యాప్తు, నేరస్థులను గుర్తించేందుకు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని సుధర్శన్, గాండీవ,మొదలగు వాటిని ఉపయోగించుకోవాలని ఆదేశించారు. పోలీస్ స్టేషన్ల వారీగా యు ఐ కేసులు తగ్గించుకోవాలన్నారు.నిర్ణీత గడువులోపు పెండింగ్ కేసులను పరిష్కార దశకు తీసుకురావాలన్నారు. మహిళల భద్రత,సైబర్ క్రైమ్,శాంతి భద్రతల పరిరక్షణ, గ్రేవ్, నాన్ గ్రేవ్ కేసులు, మర్డర్, ప్రాపర్టీ, చీటింగ్, రోడ్డు ప్రమాదాలు తదితర కేసులపై సమీక్షించారు.వాటి పరిష్కారానికి తగిన సూచనలు, సలహాలు ఇచ్చారు. ప్రాపర్టీ నేరాల్లో నిందితులను త్వరగా పట్టుకొని దొంగిలించిన సొత్తును రికవరీ చేయాలన్నారు. బీట్లు, పికెట్స్ ఏర్పాటు చేసుకొని అధికారులు తరుచుగా బీట్ చెక్ చేస్తూ సిబ్బందికి సూచనలు ఇవ్వాలన్నారు. దొంగతనాలు, దోపిడీలు, తదితర నేరాల నియంత్రణకు పటిష్ట చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. తరచూ నేరాలకు పాల్పడేవారిపై పిడి యాక్ట్ ఉపయోగించి జిల్లా బహిస్కరణకు చర్యలు తీసుకోవాలి. శాంతిభద్రతల పరిరక్షణలో రాజీలేకుండా విధులు నిర్వహించాలి.భౌతిక దాడులు జరుగకుండా చర్యలు తీసుకోవాలి. రోడ్డు ప్రమాదాల నివారణకు, అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తూనే రోడ్డు రవాణా సంస్థ,ట్రాన్స్పోర్ట్ డిపార్ట్మెంట్ వారి సహకారంతో నియంత్రణ చర్యలు చేపట్టాలి. మహిళలు భద్రత కొరకు వారు ఎక్కువగా సంచరించు ప్రదేశాలలో ప్రత్యేక దృష్టి ఉంచి పెట్రోలింగ్ పెంచడంతో పాటు నిఘా కెమెరాలను ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకోవాలి. కాలేజీలు ,వసతి గృహాలు, ప్రార్థన ఆలయాలు చర్చి ,మసీదు ,దేవాలయ పరిసర ప్రాంతాలలో తప్పనిసరిగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకునే విధంగా చర్యలు తీసుకోవాలి. కోర్టులో ఉన్న పెండింగ్ కేసులను త్వరగా ట్రయల్ కు వచ్చే విధంగా కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ అడ్మిన్ యుగంధర్ బాబు, జావళి ఆల్ఫోన్స్, ప్రమోద్, రామంజి నాయక్, శ్రీనివాస్, స్పెషల్ బ్రాంచ్ డిఎస్పి శ్రీనివాసరెడ్డి, పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

## అనంతలో సచ్చిదానంద స్వామీజీ పర్యటన

**నేడు అనంత వేదిక ప్రారంభోత్సవం**



**అనంతపురం ఆధ్యాత్మికం, జనవరి 27, (రిపబ్లిక్ న్యూస్):** మైసూర్ దత్త పీఠాధిపతి శ్రీ శ్రీ శ్రీ గణపతి సచ్చిదానంద స్వామీజీ అనంతపురం జిల్లా పర్యటనకు రానున్నారు. నేడు ఉదయం నగరంలోని దత్త మందిరంలో నూతనంగా నిర్మించిన కమ్యూనిటీ హాల్ ను ప్రారంభించనున్నారని అనంతపురం దత్త మందిరం ట్రస్ట్ సభ్యులు నారాయణ శర్మ తెలిపారు. స్వామీజీ తో పాటు శ్రీశ్రీశ్రీ విజయానంద తీర్థ స్వామీజీ కూడా రానున్నారని చిన్నస్వామి కూడా ఈ కార్యక్రమంలో పాల్గొంటారని తెలియజేశారు.

**అనంత వేదిక పేరుతో ఆధ్యాత్మిక కార్యక్రమాలు**

శ్రీశ్రీశ్రీ గణపతి సచ్చిదానంద స్వామీజీ చేతుల మీదుగా అనంతపురం నగరవాసులకు అనంత వేదిక పేరుతో ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించేందుకు దత్త పీఠం ఆధ్వర్యంలోకమ్యూనిటీ హాల్ ని నిర్మించారు. నగరంతో పాటు రాప్తాడు మండలంలోని జయలక్ష్మి పురం బొమ్మపర్తి నందు గణపతి సచ్చిదానంద స్వామీజీ ఐదు 5 రోజులపాటు పర్యటించనున్నారు.నేడు అనంతపురంలో అనంత వేదిక ప్రారంభించనున్నారు. ఈనెల 29, 30, 31 తేదీలలో ( బొమ్మపర్తి) జయలక్ష్మి పురంలో దత్త క్రియా యోగా తరగతులను శ్రీశ్రీశ్రీ గణపతి సచ్చిదానంద స్వామీజీ నిర్వహిస్తారు. జిల్లాలోని దత్త భక్తులందరూ శ్రీశ్రీశ్రీ గణపతి సచ్చిదానంద స్వామీజీ శ్రీశ్రీశ్రీ విజయానంద తీర్థ స్వామీజీ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయవలసిందిగా అనంతపురం దత్త మందిరం ఎగ్జిక్యూటివ్ ట్రస్ట్ మెంబర్ నారాయణ శర్మ కోరారు.

printed and published by B.Nagendra on behalf of m/s bojja publications # 14-73, Nelliveedhi, Nandyal District, Nadyal printed at Shop No:26, Sri Nidhi Tiffen Centere Opp, Srinivasa Complex, Nandyal (Dist) AP. pin-code - 518501. EDITOR: BOJJANAGENDRA, RNI No: RNI No:/2023/87888 Phone No: +91 99488 14188, Email id: prajarepublic144@gmail.com